కర్నూలు । నంద్యాల
వార్త
25 ఫిబ్రవరి , 2024 ఆదివారం పేజీలు 4

## రెండు కోట్ల నిధులు ఈద్దకు తేలేని ఎమ్మెల్యే..!

- రెండో ముంబైని అభివృద్ధి పథంలో నడిపిస్తారా..
- సిఎం హామీలను రాబట్టడంలో ఎమ్మెల్యే వైఫల్యం..
- టిడిపి నాయకుడు ఉమ్మి సలీం ఘాటు విమర్శ

2లో



**ఆదోని,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త**
ఈద్దకు రూ.2కోట్ల నిధులు తేలేని మన ఎమ్మెల్యే సాయి,దశాబ్దాల క్రితం రెండో ముంబైగా పేరుగాంచిన మన ఆదోనిని అభివృద్ధి పథంలో నడిపిస్తారని నమ్మి ఓట్లు వేసి గెలిపించడం ఆదోని ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం,ఆదోని అభివృద్ధి కోసం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను రాబట్ట డంలో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి వైఫల్యం చెందారని టిడిపి నాయకుడు ఉమ్మిసలీం ఘాటుగా విమర్శించారు. శనివారం పట్టణం లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఫ్లెక్సీ, ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి చిత్రపటం ఉంచి మాట్లాడారు. 2022 సెప్టెంబరు 5న విద్యాకానుక కిట్లు పంపిణీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదోని పర్యటన చేశారన్నారు. నిండు సభలోనే ఆదోని పట్టణంలోని రోడ్ల విస్తరణ కోసం రూ.50కోట్లు తాగునీటి అవసరాల కోసం చెరువు నిర్మాణం కోసం రూ.80కోట్లు డిగ్రీ కళాశాల మంజూరు వంటి హామీలను ఇచ్చారన్నారు. హామీలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు రాబట్టేందుకు ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఎలాంటి ప్రయత్నం చేయలేదని విమర్శించారు. ప్రజా సమస్యల గురించి అసెంబ్లీలో గలమెత్తి మాట్లాడేందుకు ఓటు వేసి గెలిపించామని అలాంటిది నోరు..

## కమనీయం కౌలుట్ల చెన్నకేశవ స్వామి రథోత్సవం

**దేవనకొండ,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త**
మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టులో కొలువైన శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి రథోత్సవం ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ హనుమంతరెడ్డిల ఆధ్వర్యంలో అశేష జనవాహిని మధ్య శనివారం కమనీయంగా సాగింది. ఈ రథోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వైసిపి ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త విరుపాక్షి,జెసిఎస్ జిల్లా కోఆర్డినేటర్,ఆలూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు తెర్నేకల్ సురేంద్రరెడ్డి రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పత్తికొండ డిఎస్పి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సిఐ శ్రీనివాసులు పోలీస్ బందోబస్తు నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమాన్ని తిలకించడానికి వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారికి ముడుపులు చెల్లించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భర్త లుముంబా,వైసిపి నాయకులు కప్పట్రాళ్ల దివాకర్ నాయుడు,నిజాల్‌రెడ్డి,ప్రేమ్‌నాథ్ రెడ్డి,ఎల్‌కె శ్రీనివాసులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్నికల రేసులో.. టీడీపీ అభ్యర్థులు



- ఎన్నికల రేసులో టిడిపి అభ్యర్థులు
- ఉమ్మడి కర్నూలు జిల్లా ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించిన చంద్రబాబు నాయుడు
- నంద్యాల జిల్లాలో ఆరు స్థానాలకు.. కర్నూలు జిల్లాలో మూడు స్థానాలకు అభ్యర్థులు ఖరారు..
- నందికొట్కూరు అభ్యర్థిపై వీడని సస్పెన్స్
- కోట్ల సుజాతమ్మ అభ్యర్థిత్వంపై మీనమేషాలు

• వివరాలు 2లో



ఎన్నికల రేసులో గెలిచేందుకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. అభ్యర్థుల ఖరారు విషయంలో కొన్నిచోట్ల అసంతృప్తులు, మరికొన్నిచోట్ల ఆనందోత్సవాలు నెలకొన్నాయి, అభ్యర్థుల ఎంపిక విషయంలో గత నెల రోజులుగా నెలకొన్న సస్పెన్స్ కొంత వీడింది. టిడిపి మొదటి జాబితాతో కొన్ని నియోజకవర్గాలు మాత్రమే ప్రకటించారు. అసలు సిసలు అయినా కాంట్రవర్సీ నియోజకవర్గాలలో అభ్యర్థులను తదుపరి జాబితాలో ప్రకటించనున్నారు. ఏది ఏమైనా ఉమ్మడి కర్నూలు జిల్లాలో 9 స్థానాలకు టిడిపి అభ్యర్థులను ప్రకటించింది. నంద్యాల పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించగా... కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. ఎస్సీ రిజర్వుడ్ స్థానాలలో కోడుమూరు నియోజకవర్గం బొగ్గుల దస్తగిరిని ప్రకటించారు. కానీ నందికొట్కూరు నియోజకవర్గ అభ్యర్థిని ప్రకటించలేదు. అక్కడ నుంచి టిడిపి సీటు ఆశిస్తున్న వారు చాలా మందే ఉన్నారు. దీంతో అక్కడి ప్రకటన ఆలస్యం అవుతుంది. ఆలూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి విషయం కూడా ఆసక్తికరంగా ఉంది. అక్కడి నుండి కోట్ల సుజాతమ్మ సీటు ఆశిస్తుండగా ఇంకా ఎలాంటి ప్రకటన రాలేదు. దీంతో కాంట్రవర్సీ ఉన్న నియోజకవర్గాల అభ్యర్థుల ప్రకటనపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది.



*నంద్యాల,, ప్రభాతవార్త ప్రతినిధి*

## ఈవిఎంల ర్యాండమైజేషన్ డ్రైరన్ : -జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు

**నంద్యాల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధిః**
రానున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి స్ట్రాంగ్ రూం నుంచి ఈవిఎంల తొలి ర్యాండమైజేషన్‌పై సంపూర్ణ అవగాహన పొందాలని జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో ఈవిఎంల ర్యాండమైజేషన్ డ్రైరన్ నిర్వహించారు. జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డి, డిఆర్వో పద్మజ, అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలు, ఏఈఆర్వోలు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు మాట్లాడుతూ అసెంబ్లీ మరియు పార్లమెంటు సెగ్మెంట్ల వారిగా కేటాయించే ఈవిఎంల ర్యాండమైజేషన్ డ్రైరన్‌పై పూర్తిస్థాయి శిక్షణ పొందాలన్నారు. పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి 2030 కంట్రోల్ యూనిట్‌లు, 2520 బ్యాలెట్ యూనిట్లు, 2451 వివి ప్యాట్లు మొదటి దఫా పరిశీలన పూర్తిచేసుకొని ఓటింగ్ ప్రక్రియకు సిద్దంగా ఉన్న ఈవిఎంలను జిల్లా ఎన్నికల అధికారి లాగ్ ఇన్‌లో తొలి దఫా ర్యాండమైజేషన్ జరుగుతుందన్నారు. జేసి రాహుల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో రిటర్నింగ్ అధికారి స్థాయిలో రెండవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించి అనంతరం పోలింగ్ కేంద్రాలకు కేటాయించబడుతుందని తెలిపారు. ఈసమావేశంలో అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఎఈఆర్వోలు, ఎన్నికల విభాగపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో అన్ని.. ఆర్జిత సేవలు నిలుపుదల



**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి24,ప్రభాతవార్త**
శ్రీశైలమహాపుణ్యక్షేత్రంలో మార్చి1 నుండి 11 వరకు జరుగబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్ని ఆర్జిత సేవలను నిలుపుదల చేయడం జరుగుతుందని దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు స్పష్టం చేసారు. భక్తులందరికి అలంకార దర్శనం మాత్రమే ఉంటుందని తెలిపారు.ఈక్రమంలోనే భక్తులకు ఉచిత దర్శనంతో పాటు, శీఘ్ర దర్శనం,అతి శీఘ్రదర్శనాలకు కూడా అవకాశం కల్పించబడుతుందని తెలిపారు.శీఘ్ర దర్శనానికి రూ.200/-లు అతి శీఘ్రదర్శనానికి రూ.500/- లను రుసుముగా చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఈ టికేట్లను ఆన్‌లైన్ విధానం ద్వారా ముందస్తుగా పొందవచ్చునని అదే విధంగా ఈ టికేట్లును అప్పటికప్పుడు కరెంటు బుకింగ్ ద్వారా కూడా పొందే అవకాశం కల్పించబడుతుందని పేర్కన్నారు.కాగా బ్రహ్మోత్సవాల ప్రారంభంలో ఐదు రోజులపాటు జ్యోతిర్ముడి(ఇరుముడి) కలిగి వున్న శివదీక్షా భక్తులకు విడతల వారిగా నిర్ధిష్టవేళలో మాత్రమే భక్తులకు ఉచిత స్పర్శదర్శనం కల్పించబడుతుందని చెప్పారు.తదుపరి 5వ తేది రాత్రి గం.7.30 నుండి 11వ తేది రాత్రి వరకు భక్తులందరికీ కూడా శ్రీస్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే వీలు కల్పించబడుతుందని అన్నారు. ఈబ్రహ్మోత్సవాల సందర్భంగా 1 నుండి 11 వరకు అన్ని ఆర్జిత సేవలు పూర్తిగా నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు. కావున భక్తులందరూ కూడా దర్శన ఏర్పాట్లను గమనించవలసిందిగా కోరుతున్నట్లు పేర్కన్నారు.



## డోన్ టిడిపి అభ్యర్థిగా.. 'కోట్ల సూర్య'..!

: 25ఏళ్ళ తర్వాత మళ్ళీ ఎంఎల్ఏగా పోటీ
: మూడుసార్లు కర్నూలు ఎంపిగా ప్రాతినిధ్యం
: కోట్ల వర్గీయుల్లో మిన్నంటిన సంబరాలు
: ఎంఎల్ఏ అభ్యర్థిగా అప్పుడు ఆదోనిలో...ఇప్పుడు డోన్‌లో..
: తండ్రి, సతీమణి ప్రాతినిధ్యం చేసిన డోన్‌నుంచి పోటీ

సరిగ్గా 35సంవత్సరాల క్రితం తన తండ్రి దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి రాజకీయ వారసత్వాన్ని పునికిపుచ్చుకుని 1991లో రాజకీయ ఆరంగేట్రం చేసిన కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో పదవులను అనుభవించారు. పలు పర్యాయాలు ఎంపి అభ్యర్థిగానే ఎన్నికల రంగంలో నిల్చి మూడు పర్యాయాలు కర్నూలు ఎంపిగా విజయం సాదించి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించిన సూర్య మొట్టమొదటిసారిగా ఆదోనిలో 1999లో ఎంఎల్ఏ పోటీబరిలో నిలిచారు. మళ్ళీ సరిగ్గా 25ఏళ్ళ తర్వాత టిడిపి డోన్ ఎంఎల్ఏ అభ్యర్థిగా బరిలో నిల్వబోతున్నారు. ఈ మేరకు డోన్ టిడిపి అభ్యర్థిగా కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి పేరును పార్టీ అధిష్టానం ఖరారు చేసినట్లు పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు శనివారం ప్రకటించడంతో కోట్ల సూర్య డోన్ ఎన్నికల బరిలో ప్రప్రథమంగా నిల్వబోతున్నారు.

2లో

**డోన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

**1994లో రాజకీయ ఆరంగేట్రం:**
1951లో జన్మించిన కోట్ల సూర్య తండ్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్నిక కావడంతో కర్నూలు ఎంపి స్థానానికి రాజీనామా చేయడంతో తండ్రి స్థానంలో కుమారుడైన కోట్ల సూర్య 1994లో జరిగిన కర్నూలు ఎంపి ఉప ఎన్నికల్లో పోటీచేసి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. మొదటి ఎన్నికల్లోనే విజయం సాదించి 10 లోక్‌సభకు ప్రాధినిధ్యం వహించారు. అనంతరం 2004లో జరిగిన కర్నూలు ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున పోటీచేసి టిడిపి అభ్యర్థి కెయి క్రిష్ణమూర్తిపై లక్షా 2వేల మెజారిటీతో విజయం సాదించి 14వ లోక్‌సభకు, 2009లో జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి బిటి నాయుడుపై 74వేల మెజారిటీతో విజయం సాదించారు. ముచ్చటగా మూడు పర్యాయాలు లోక్‌సభకు ప్రాతినిధ్యం చేయగా ఎంపి పోటీ బరిలో 7పర్యాయాలు పోటీ బరిలో నిలిచారు. కర్నూలు ఎంపి అంటేనే కోట్ల అన్న పేరు కోట్ల కుటుంబానికి సార్ధకమైపోయిందంటే అతిశయోక్తికాదు.

**మొదటిసారి ఆదోనిలో... ఇప్పుడు డోన్‌లో... ఎంఎల్ఏ అభ్యర్థిగా....**
ఎప్పుడూ ఎంపి పోటీబరిలో నిల్చే కోట్ల సూర్య 1999లో మొట్టమొదటిసారిగా ఆదోని నుంచి...

## తొలి జాబితాలో పేరు ప్రకటించడంపై టీజీ భరత్ కార్యాలయంలో సంబరాలు

**కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్తః**
టిడిపి,జనసేన ఉమ్మడి అభ్యర్థుల తొలి జాబితాలో కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజీ భరత్ పేరును ప్రకటించడంపై కర్నూలులో టిడిపి నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మౌర్యాఇన్ వద్ద ఆయన అనుచరులు, అభిమానులు కేక్ కట్‌చేసి, టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం టిడిపి, జనసేన పార్టీ నేతలు టీజీ భరత్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా టీజీ మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో కర్నూలును అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానని చెప్పారు. కులమతాలకు అతీతంగా కర్నూలు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. ఎన్నికల్లో ప్రజలందరి దీవెనలు తనపై ఉండాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు, జనసేన నేతలు, టిజీ భరత్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రెండురోజుల్లో ఆచితూచి.. అడుగేద్దాం..!

: బాగా అలోచించండి...మీ నిర్ణయమే నా నిర్ణయం
: రెండున్నరేళ్లు కష్టపడ్డ వారందరికి అండగావుంటా...
: తొందరపాటు వద్దు... ఆచితూచి అడుగేద్దాం...
: టిడిపి కోసం తెగించి కష్టపడ్డవారికి ఎప్పుడు అండే...
: ఆలోచనలకు సమయమిద్దాం... ఆపై అడుగులేద్దాం....

కార్యకర్తల సమావేశంలో ఇన్‌చార్జి దర్మారం సుబ్బారెడ్డి

దాదాపు రెండున్నర సంవత్సరాలు రాత్రింపగళ్లు నాతోపాటు నాకుటుంబసభ్యుల్లాగా ఎంతోమంది కష్టపడ్డారని వారందరి అభీష్టాన్ని, అభిప్రాయాన్ని కాదని రాష్ట్ర పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిని అభ్యర్థిగా ఖరారు చేసారని ఇది ఎంతోమందికి బాదించివుండవచ్చని టిడిపి ఇన్‌చార్జి దర్మారం సుబ్బారెడ్డి స్పష్టంచేసారు. ఏ పరిస్థితుల్లో ఆ నిర్ణయాన్ని పార్టీ అధిష్టానం తీసుకుందో తనకు అర్థం కావడం లేదని అటువంటి పరిస్థితుల్లో ఏదీ మాట్లాడినా మంచిదికాదని అన్నారు. అయితే తెలుగదేశంపార్టీ విజయం కోసం, నారా చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రి చేయాలన్న కసితో తనతోపాటు వేలాదిమంది డోన్ నియోజకవర్గంలో రోజులో 24గంటలు వుంటే 20గంటలు ఒక కసితో పనిచేసారని కొంతమంది అన్నపానీయాలను కూడా మరిపోయి పనిచేసారన్నారు. అటువంటివారందరికి ఈరోజు జరిగిన నిర్ణయం ఎంతో బాదను కలిగించి వుంటుందని అన్నారు. అయితే ఈ పరిస్థితుల్లోనే తొందరపడి ఏ నిర్ణయం కూడా తీసుకోరాదని రెండు రోజులపాటు బాగా ఆలోచన చేసుకుని ఆచితూచి అడుగులు వేయాలని అభిమానులను, కార్యకర్తలను కోరారు.

*డోన్, ప్రభాతవార్త :*

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప-లోకాయుక్తగా పి.రజని

: ప్రమాణ స్వీకారం చేయించిన లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి

**కర్నూలు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప-లోకాయుక్తగా పి.రజని ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం కర్నూలు నగరంలోని లోకాయుక్త కార్యాలయంలో పగిడి రజని చేత జస్టిస్ పి. లక్ష్మణరెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం పగిడి రజనిని వేద పండితులు ఆశీర్వదించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 19న జీవో ఎం.ఎస్.నెం.15 ప్రకారం పి.రజని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప-లోకాయుక్త గా నియమితులయ్యారు. సదరు ఉత్తర్వుల ప్రకారం కర్నూలు లోని లోకాయుక్త సంస్థ కార్యాలయములో శనివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త జస్టిస్ పి. లక్ష్మణరెడ్డి ఎదుట ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప-లోకాయుక్తగా ఆమె ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు.



## వీడిన పీఠముడి బ్రహ్మన్న మీ అడుగులు.. ఎటో..!?

: సర్దుకు పోవడమేనా..!? లేక...?

**నంద్యాల,ఫిబ్రవరి 24,ప్రభాతవార్తప్రతినిధి**
నవనందులు కోటలో తెలుగు దేశం పార్టి టికెట్టు కేటాయింపులో గత కొంత కాలంనుండి ఉత్కంఠ రేపితుంది.దానిని పటాపంచలు చేస్తు తెలుగుదేశం పార్టి జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబు నాయుడు టికెట్టును యన్‌యండి ఫరూక్‌కు కేటాయించడముతో ఉత్కంఠతకు శనివారం తెరపడగా ఇక బ్రహ్మన్న నీ పయనమెటో అని కార్యకర్తలు అంటున్నారు. 2019 ఎన్నికల్లో నంద్యాల తెలుగు దేశం అభ్యర్థిగా భూమాబ్రహ్మనందరెడ్డి పోటీ చేసి శిల్పారవిచంద్రకిశోరురెడ్డి చేతిలో బారీ ఓటమి చెందారు. అటు తర్వాత తెలుగు దేశం పార్టి భూమా బ్రహ్మనందరెడ్డిని ఇంచార్జిగా కొనసాగించింది. నాటి నుండి ప్రతి కార్యక్రమము భూమా నేతృత్వంలో సాగాయి.దర్నాలు, రాస్తారోకోలు, ఇతర కార్యక్రమాలతో పాటు మున్సిపల్, మండల పరిషత్, చివరకు సర్పంచు ఎన్నికల్లో భూమానే ఫేస్ చేశారు అయితే ఇటీవల ప్రాజెక్టుల సందర్శనార్థము పార్కిట అద్యక్షులు నారాచంద్రబాబునాయుడు నంద్యాలకు రావడము జరిగింది.అ సమయంలో అయనను పోలీసులు అరెస్టు చేశారు అయితే అసమయంలో అడ్డు కోవడములో స్థానికంగా ఉన్న నాయకులు వైపల్యము చెందారనే వాదన ఒకటి ప్రచారము సాగింది.అలాగే ఇక్కడ విజయం సాదించిన శిల్పాను డీ కొట్టాలంటే భూమా అర్థికంగా సరిపోరనే వాదనలు కూడా వినిపించాయి. ఇలాంటి తరుణంలో పార్టి అద్యక్షులు 52రోజుల పాటు జైలులో ఉండి వచ్చిన పిదప నియోజక వర్గాలపై దృష్టి పెట్టారు. అ సమయంలో నంద్యాల తెలుగుదేశం పార్టి ఇంచార్జిగా కొనసాగుతున్న భూమాను తప్పించి మాజీ మంత్రి ముస్లీం మైనార్టి నాయకుడు యన్‌యండి ఫరూక్‌కు బాద్యతలు అప్పగించారు. దీనితో భూమా వర్గం పూర్తిగా అలక పూనింది.ఒకనోక సమయంలో పార్టికి రాజీనామా అనే స్థాయి వరకు పోయింది.కాని ఏమి జరిగిందో అంతి సద్దు మనిగింది.అనంతరము నంద్యాల పార్టి పరంగాజరిగే కార్యక్రమాలన్నింటిని భూమా ఫరూక్‌తో కలువకుండా ప్రత్యేకంగా తన వర్గంతో చేపట్టారు ఇలాంటి తరుణంలో తన జన్మభూమి అయిన అళ్లగడ్డలో రా కదలిరా సభ నిర్వహించారు అక్కడకు భూమా బ్రహ్మనందరెడ్డి వెళ్లడము జరిగింది.సభ అనంతరము చంద్రబాబు భూమాకు చెవిలో ఏదో చెప్పారు.అది నేటికి బయటపడలేదు. అటు తర్వాత కూడా అయన పార్టి కార్యక్రమాలు ఒంటరి చేస్తునే వస్తున్నారు.



# ఎన్నికల రేసులో టిడిపి అభ్యర్థులు..!

(మొదటి పేజీ తరువాయి ) :

సార్వత్రిక ఎన్నికల కోసం నంద్యాల జిల్లాలో తెలుగు దేశం రేసు గుర్రాలను ఖరారు చేయడముతో ఆయా నియోజక వర్గాలో సంబరాలు మిన్నంటగా డోన్‌లో దర్మవరపు సుబ్బారెడ్డి నంద్యాలల్లో భూమా శిబిరాల్లో నిరాశ ఎదురయిందని చెప్పాలి. 2024 సాదారణ ఎన్నికలకు కేవలము 50 రోజుల సమయం మిగలడముతో తెలుగు దేశం పార్టి జాతీయ అద్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు జనసేన అద్యక్షులు పవన్‌కళ్యాణ్ కలిసి ఉమ్మడి అభ్యర్థులను ఖరారు చేసి శనివారము మద్యహ్నాము విడుదల చేశారు. అందులో 94మంది తెలుగు దేశం అభ్యర్థులుగా కాగా 5మందితో కూడిన జనసేన అభ్యర్థులను కడా ప్రకటించారు. ఇందులో బాగంగా నంద్యాల జిల్లాలో ఉన్న 7నియోజక వర్గాలకు తెలుగు దేశం పార్టి అద్యక్షులు నారాచంద్రబాబునాయుడు ప్రకటించారు ప్రకటించయిన జాబితాలో నంద్యాల జిల్లా 7డింటిలో 6 నియోజక వర్గాలకు మాత్రమే పేరు ప్రకటించగా ఒక్క ఎస్సి నియోజక వర్గమైన నందికోట్కూరుకు మాత్రమే అభ ్యర్థిని ఖరారు చేయలేదు. అయితే ఇక్కడ ప్రస్తుత సిట్టింగ్ యంయల్ఎ అర్థర్‌కు వైసిపి టిక్టు నిరాకరించడము అయన తెలుగు దేశం పార్టి తీర్థము పుచ్చుకుంటున్నట్లు సమాచారము అందుకే ఈ స్థానమునకు అభ్యర్థిని ప్రకటించలేదనే వాదనలు వినిస్తున్నాయి.అలాగే డోన్ నియోజక వర్గంలో నిన్నమొన్నటి వరకు జెండాను మోసి పార్టి అభ్యున్నతి కోసం పోరాటాలు చేసి జైలుకు వెళ్లి మున్సుపల్ ఎన్నికలు ఇతర వాటినిలో అన్ని తానై ముందుకు సాగిన దర్మారెడ్డిని పక్కన పెట్టి పెద్దాయన అయిన కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డిని టికెట్లు కేటాయించారు.దీనితో కోట్ల శిబిరము సంతోషముగా ఉన్నా దర్మారెడ్డి శిబిరము మాత్రమే నిరాషతో ఉన్నారు.పాపము దర్మారెడ్డికి మొండి చెయ్యి చూపిందని అయ్యో దర్మారెడ్డి అంటున్నారు. అలాగే నంద్యాల నియోజక వర్గంలో శనివారము ఉదయం వరకు ఎంతో అశతో ఉన్న భూమాబ్రహ్మానందరెడ్డి శిబిరము ఒక్క సారి క్రుంగిపోయిందని చెప్పారు. అయితే నంద్యాల జిల్లాలో ఒక్క డోన్ నంద్యాల మినహా 4 నియోజక వర్గాలో పాత కాపులకే మళ్లి టికెట్లు కేటాయించారు.అందులో బాగంగా డోన్ గతంలో కెఈ కుటుంబము రెండు సార్లు పోటీ చేసి ఓటమి చవిచూసింది. దీనితో అభ్యర ్థని మారా ్చలనే ఉద్దేశ్యంతోవైసిపి ఉన్న దర్మారెడ్డి అక్కడ ఇమడలేక తెలుగు దేశంలోకి రావడము జరిగింది. అనంతరము పార్టి కార్యక్రమాల్లో దూసుకు పోయారు. దీనికి తోడు గతంలో చంద్రబాబు నాయుడు పర్యటలో మొట్ట మొదటి టికెట్టు దర్మారెడ్డికే అంటు ప్రకటించారు. అలాగే లోకేష్ కూడా అయనకే అన్నారు. చివరి నిమిషములో హ్యాండ్ ఇవ్వడముతో పాపము దర్మవరపు సుబ్బారెడ్డి నిరాశ చెందారు. అలాగే నంద్యాల నియోజక వర్గంలో 2019 ఎన్నికల్లో ఓటమి చెందిన భూమా ఇంచార్జ్‌గా కొనసాగారు. అయితే చివరి 3 మాసాల్లో అభ్యర్ధిని మార్చి కేవలము ముస్లీం సామాజిక వర్గంఅంటు ఫరూక్ ఇంచార్జ్ ఇచ్చారు .అయితే ఇంచార్జ్ ఇచ్చిన టికెట్టు నాకే అంటు భూమా శుక్రవారము కూడా బ్రహ్మన్న ఇంటింటి అంటు ప్రచారము చేస్తు తెలుగు దేశంను గెలిపించుకుందామని ప్రచారము చేశారు. అయితే ఎట్టకేలకు ఫరూక్ వర్గం ఊహించిన విదముగనే అయన పార్టి టికెట్టు కేటాయిస్తున్న ఉత్తర్వులు జారీ చేసింది.దీనికి తోడు ఒక కుటుంబానికి ఒకే టికెట్టు అనే నినాదము తెర మీదకు రావడముతో నంద్యాలలో ఔట్ చేసి అళ్లగడ్డలో భూమా కుటుంబానికి చెందిన మాజీ మంత్రి అఖిల ప్రియకు ఖరారు చేశారు. అలాగే డోన్ టికెట్టును పెద్దాయనకు ఇస్తు అలూరు సుజాతమ్మకు టికెట్టు ఇవ్వడములేదని వాదనలు వినిపిస్తున్నాయి.అక్కడ కూడా వైసిపి నుండి వస్తున్న బిసి ముఖ్య నేతకు అ నియోజకవర్గంను కేటాయిస్తున్నట్లు సమాచారము అ నేత వరుసగా అక్కడ నుండి పోటీ చేసి విజయం సాదించారు.కాని అపార్టి అయనకు మొండి చెయ్యి చూపించడముతో తెలుగు దేశం తీర్థము పుచ్చుకోనున్నట్లు తెలుస్తోంది.ఇక టికెట్టు కేటాయించిన వారిలో యన్‌యండి ఫరూక్ ఇక్కడి నుండి చాలా సార్లు విజయం సాదించి మంత్రిగా, మండలి చైర్మన్, పదవులు చేట్టారు.

అలాగే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి యంపిగా కేంద్రము మంత్రి అలాగే అయన బార్య ఒక సారి డోన్ యంయల్ఎగా విజయం సాదించడముతో పాటు అయన తండ్రి కోట్ల విజయబాస్కరరెడ్డి ముఖ్యమంత్రిగా కేంద్ర మంత్రిగా పని చేయడముతో చివరి నిమిషములో దర్మారెడ్డికి ఎత్తి వేసి కోట్లకు కేటాయించారు. అలాగే అలాగే బనగానపల్లె బిసిజనార్ధనరెడ్డికి కేటాయించారు. గతంలో 2014లో ఎంయల్ఎగా విజయంసాదించి అబివృద్ధి చేయడము మేటిగా నిలిచారు అలాగే 2019లో కూడా తెలుగు దేశం ఇక్కడ విజయం సాదిస్తుందని ఊహించారు. కాని అక్కడ త్రిమూర్తుల ఎంట్రీతో వైసిపి విజయంసాదించిందనే వాదనలు ఉన్నాయి. అందుకే మూడవ సారి కూడా అయనకే టికెట్టు కేటాయించారు,ఇక పాణ్యం ఇక్కడ ఈమె గతంలో యంయల్ఎగా కొనసాగింది. అయితే2019లో వైసిపిని వీడి తెలుగు దేశంలో చేరింది.దీనితో అఎన్నికల్లో ఓటమి చెందినది. అయితే మరో మార్లు పరీక్షించేకోవాలని పార్టి తిరిగి అమెకే టికెట్టు కేటాయించారు. ఈక పోతే మాజీ మంత్రి ఫయర్ బ్రాండుగా పేరొంది అడపులి అయిన భూమా అఖిలప్రియ తల్లి దండ్రి వారసత్వాలను పుచ్చుకుని తల్లి మరణంలో వైసిపి యంయల్ఎగా కొనసాగారు. అనంతము ఊహించని పరిమాణాల దృశ్య తండ్రి భూమా నాగిరెడ్డి తెలుగు దేశం తీర్థము పుచ్చుకోవడముతో అమె కూడా తండ్రి బాటలో పయనించింది.అయితే విది వక్రీకరించడముతో తల్లితో పాటు తండ్రి భూమా నాగిరెడ్డి గుండెపోటీతో మృతి చెందగా అమెకు మంత్రి పదవి దక్కింది.అనంతరము జరిగిన 2019 ఎన్నికలల్లో జగన్ వేలో ఓటమి చవిచూసింది.అయితే 2024లో అమె టికెట్టు లేదని పలు రకాలుగా ప్రచారము సాగింది.అన్నలు, దాయాదులు ఎవరు లేరని అమెకు టికెట్టు లేదని ప్రచారము సాగింది ఒకానొక సమయంలో పొత్తులో బాగంగా అక్కడ జనసేనకు కేటాయిస్తారని ఊహాగానాలు జరిగాయి. అసమయంలో మొక్క బోని విశ్వాసముతో పార్టిని నమ్ముకుని తమ్ముడిని వెంటబెట్టుకుని ముందుకు సాగింది.ఇలాంటి తరుణంలో రా కదలిరా సభ అక్కడ ఏర్పాటు చేయడముతో అ సభను విజయవంతము చేసింది.దీనితో పార్టి అద్యక్షులు ఇక్కడ అఖిలప్రియనే సరైన అభ్యర్థి అంటు శనివారము అమెకు టికెట్టు కేటాయించారు. ఇక శ్రీశైలం నియోజక వర్గంలో బుడ్డా రాజశేఖరరెడ్డికే మళ్లి టికెట్టు కేటాయించింది. గతంలో అయన తండ్రి కాలం నుండి ఇక్కడ తెలుగు దేశంకు తిరుగు లేదు. అయితే 2019లో వైసిపి విజయం సాదించింది కాని తెలుగుదేశం పార్టి 2024లో పరిక్షలో బాగంగా తిరిగి బుడ్డాకే హాల్‌టికెట్టు కేటాయించారు. మొత్తం మీద తెలుగు దేశం పార్టి నంద్యాల పార్లమెంటు పరిదిలో ఉన్న 7 నియోజక వర్గాలో 6 టికెట్లకు అభ్యర్థులను కేటాయించింది. మిగిలింది, ఒక్కనందికోట్కూరు మాత్రమే దానిని కూడా దాదానపు తెలుగు దేశకు కేటాయించనున్నట్లు తెలుస్తోంది.

కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కర్నూలు అసెంబ్లీ స్థానానికి ప్రముఖ పారిశ్రామికవేత్త టీజీ వెంకటేష్ కుమారుడు టీజీ భరత్‌ను అభ్యర్థిగా ప్రకటించారు. గత ఎన్నికలలో టీజీ భరత్ పోటీ చేసి ఓడిపోయారు. అయితే ఓడిపోయారనే సానుభూతి ఆయన గెలుపుకు కొంత కలిసి రానుంది. ఇక పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గానికి కేఈ శ్యాంబాబును దేశం అభ్యర్థిగా బరిలో దింపారు. ఆయన కూడా గత ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయారు. ఈసారి కచ్చితంగా గెలుస్తామని ఆయన వర్గం ధీమాగా ఉంది. ఇక కోడుమూరు నియోజకవర్గం బొగ్గుల దస్తగిరిని ప్రకటించారు. ఆయన కోడుమూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న టిడిపి నాయకుడైన విష్ణువర్ధన్ రెడ్డి వర్గీయుడిగా తెలుస్తోంది. దీంతో ఆయన వర్గం కూడా గెలుపు పై ఆశలు పెట్టుకుంది.

## రెండు కోట్ల నిధులు ఈద్గకు తేలేని ఎమ్మెల్యే..!

(మొదటి పేజీ తరువాయి ) :

తెరిచిన దాఖలాలు లేవని మండిపడ్డారు. ముస్లింలు పేదలకు వివాహాలు నిర్వహించుకునేందుకు షాదిఖానా నిర్మాణం పూర్తి చేయాల్సి ఉండగా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈద్గ నిర్మాణం కోసం సుమారు రూ.2.60కోట్లు ఇస్తామని సిఎం చెప్పడంతో అందరూ హర్షించారన్నారు. సిఎం హామీ మేరకు నిర్మాణం జరుగుతున్నా రెండేళ్లయినా ఇంతవరకు పైసా ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయాల్సిన ఎమ్మెల్యే చేతకాక తప్పును కప్పి పుచ్చుకునేందుకు నిర్మాణానికి ఆర్థిక సహాయం రూ.20లక్షల చెక్కును అప్పు రూపంలో ఇస్తామని చెప్పడం సమంజసం కాదన్నారు. ముస్లింల నిబంధనల మేరకు ఇతరులు ఎలాంటి సాయం చేయరాదని ఉందని తెలిసి కూడా ముస్లిం పెద్దలు చప్పట్లు కొట్టడం సిగ్గుచేటన్నారు. ఓట్ల కోసమే రూ.20లక్షల చెక్కు ఇచ్చారని ముస్లింలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశంలో తెదేపా మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డోన్ టిడిపి అభ్యర్థిగా.. 'కోట్ల సూర్య'..!

(మొదటి పేజీ తరువాయి ) :

ఎంఎల్‌గా అభ్యర్థిగా పోటీబరిలో నిల్చి రికార్డు నెలకొల్పారు. అయితే.. టిడిపి అభ్యర్థి మీనాక్షినాయుడు చేతిలో ఓటమిచెందారు. ఎంఎల్‌ఏగా ఆదోనిలో పోటీచేసి ఓటమి చెందింది మొదలు 25ఏళ్ళవరకు ఎంఎల్‌ఏ అభ్యర్థిత్వంవైపుకాని పోటీచేయాలన్న ఆలోచనవైపుగానికి అసలు కోట్ల సూర్య చేయలేదు. అప్పుడప్పుడు ఆదోని, ఎమ్మిగనూర్‌నుంచి ఎంఎల్‌ఏ అభ్యర్థిగా రంగంలో నిలవాలని కోట్ల సూర్యను అభిమానులు అభ్యర్థించిన ప్పటికి తను ముక్కుసాటిగానే ఎంఎల్‌ఏ అభ్యర్థిత్వాన్ని తోసిపుచ్చే సారు. తను ఎంపిగా పోటీచేయడం పైను మక్కువచూపుతూ ఎంఎల్‌ఏ అభ్యర్తిత్వంపట్ల ఏమాత్రం ఇష్టాన్ని కనబర్చేవారు కాదు. తిరిగి 25ఏళ్ళ తర్వాత మళ్ళీ డోన్‌లో టిడిపి ఎంఎల్‌ఏ అభ్యర్థిగా పోటీచేసేందుకు కోట్ల సూర్యను అధిష్ఠానం ఖరారుచేసింది....

**నాడు తండ్రి...నిన్న భార్య...నేడు అదే డోన్‌లో...**

డోన్‌లో ఎంఎల్‌ఏ అభ్యర్థిగా 1994లో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి డోన్ నియోజకవర్గంనుంచి ఎంఎల్‌ఏగా పోటీచేసి అఖండమైన మెజార్టీతో విజయం సాదించారు. అప్పటివరకు కోట్ల కుటుంబం డోన్‌నుంచి పోటీచేయడమేకాని ఏమాత్రం విజయాన్ని అందుకోలేదు. కోట్ల-కెయి వర్గాలు ఒక్కటైన కారణంగా టిడిపి పొత్తులో డోన్‌నుంచి సిపిఐ పోటీచేయడంతో కోట్ల విజయభాస్కర్‌రెడ్డి విజయం నల్లేరుపై నడకైంది. అయితే ప్రభుత్వం రాకపోవడంతో ఎంఎల్‌ఏ పదవికి రాజనామా చేసారు. దాంతో డోన్‌లో కోట్ల కుటుంబం రాజకీయ ప్రవేశం చేయలేకపోయింది. అయితే ఆయన కోడలైన కోట్ల సుజాతమ్మ రూపంలో డోన్‌లో కోట్ల కుటుంబానికి స్థానం కలిసోచ్చింది. అప్పటివరకు కెయి ఆధిపత్యం మాత్రమే కొనసాగుతున్న డోన్‌లో సుజాతమ్మ 2004లో విజయం సాదించి రికార్డులన్నింటిని తిరగరాసింది. తండ్రి విజయభాస్కర్‌రెడ్డి, సతీమణి కోట్ల సుజాతమ్మలు ప్రాతినిథ్యం వహించిన డోన్ స్థానంనుంచి కోట్ల సూర్య పోటీబరిలో నిల్వబోతుండం విశేషం.

**మిన్నంటిని సంబరాలు:** కోట్ల సూర్యకు టిడిపి టిక్కెట్ ఖరారైందన్న విషయం మీడియా ద్వారా తెలిసిన వెంటనే కోట్ల వర్గీయుల్లో సంబరాలు మిన్నంటాయి. పార్టీ డిసిసి మాజీ అధ్యక్షులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, కోట్ల వర్గీయులు ఓబులాపురం శేషిరెడ్డి, ఓంప్రకాష్, రవి, అజీజ్, టిడిపి వర్గీయులు టిఇ కేశన్నగౌడ్, చంద్రపల్లి లక్ష్మినారాయణయాదవ్, ప్యాపిలి తొప్పెల శ్రీను, చంద్రపల్లి ఆచారి తదితరుల ఆద్వర్యంలో అభిమానులు పట్టణంలోని పాతబస్టాండ్‌కు ర్యాలీగా వచ్చి పెద్దపెట్టున బాణసంచాను పేల్చితూ ఆనందోత్సాహాలు వ్యక్తంచేసారు. అనంతరం అందరూ కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిని కలిసి అభినందనలు తెలిపేందుకు కర్నూలుకు భారీగా తరలివెళ్ళారు.

## రెండురోజుల్లో ఆచితూచి.. అడుగేద్దాం..!

(మొదటి పేజీ తరువాయి ) :

అయితే ఇప్పుడు తీసుకునే నిర్ణయం తనదికాదని అది మీదేనని మీరు తొందరపడి నిర్ణయం చేయవద్దని బాగా ఆలోచన చేసుకుని రెండురోజుల్లో అందరి అభిప్రాయాలకు విలువనిస్తూ మీరు ఏవిదంగా పోదామని నిర్ణయిస్తారో అదేవిదంగా పోయే ఆలోచన చేస్తేనే తప్ప తనకంటూ సొంత నిర్ణయం ఏదీ లేదని మీరే అంతిమ నిర్ణేతలని ఈ మేరకు తమ కుటుంబ సభ్యులంతా కలసి తీసుకున్న నిర్ణయమన్నారు. రెండు రోజులపాటు వ్యవదిని ఇద్దామని ఒక మంచి ఆలోచనతో భవిష్యత్ నిర్ణయం తీసుకోవాలని వారికి సూచించారు. అయితే ఒక్కటిమాత్రం నిజమని తనను నమ్ముకుని రెండున్నరేళ్లపాటు నడిచిన ప్రతి ఒక్కరికి భవిష్యత్‌లో ఏవిదంగా అండదండులుగా ఉండాలన్న వెనుకంజవేసే ప్రసక్తేలేదని వారందరికి వెన్నుదన్నుగా ఎప్పటికీ నిలుస్తానని బరోసా ఇచ్చారు. టిక్కెట్‌ను కోట్ల సూర్యకు ఖరారు చేసారని తెలిసిన వెంటనే అభిమానులు, పార్టీ కార్యకర్తలు దర్మారం ఇంటివద్దకు పెద్దఎత్తున తరలివచ్చారు. కొంతమంది అభిమానులు దర్మారం ఇంటివద్ద కన్నీటిపర్యంతమయ్యారు. జరిగిన అన్యాయాన్ని తలచుకుంటూ, పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని తూలనాడుతూ కన్పించారు. ఏది ఏమైనా చంద్రబాబు మోసగాడు అంటూ అక్కడికి వచ్చిన కార్యకర్త, అభిమాని నిట్టూర్పులు వదిలారు.

## వీడిన పీఠముడి బ్రహ్మన్న మీ అడుగులు.. ఎటో..!?

(మొదటి పేజీ తరువాయి ) :

ఎక్కడికి వెల్లిన తెలుగు దేశం పార్టిని గెలిపి ంచాలని కోరుతున్నారు. ఇలాంటి తరుణంలో ఇటీవల రెండు మూడు రోజుల క్రితము ఇంటింటికి బ్రహ్మన్న అనే కార్యక్రమము చేపట్టారు ఇందులో కూడా తెలుగుదేశను గెలిపించాలని అడుగడము జరిగింది.అయితే ఉన్నటుండి శనివారము పార్టి టికెట్లు కేటాయింపు కార్యక్రమము చేపట్టారు ఇందులో నంద్యాల తెలుగుదేశం టికెట్టు యన్‌యండి ఫరూక్ కేటాయిస్తు పార్టి అద ్యక్షులు ఉత్వర్వులు జారీ చేశారు దీనితో భూమా బ్రహ్మనందరెడ్డి పయనము ఎటో అనే వాదనలు ఉన్నాయి. అలాగే బిజేపితో తెలుగు దేశం పొత్తు ఉంటుందని ఇంకా చర్చలు కొనసాగుతునే ఉన్నాయి.బిజేపితో పొత్తు ఉండక పోతే బిజేపి అభ్యర్థి అయిన అబిరుచి మధు పోటీలో ఉంటారు అలాగే భూమా కూడా స్వతంత్రఅభ్యర్థిగా రంగంలో ఉంటారా ?లేక సర్దుకు పోదాం రా అంటు ఫరూక్‌తో కలిసి పార్టి విజయానికి కృషి చేస్తారా?అనేది భూమా ముందున్న ప్రశ్న చూద్దాం ఏమి జరుగుతోంది?

## శ్రీశైలం నియోజకవర్గంలో సంబరాలలో తెలుగు తమ్ములు

: తెలుగుదేశం పార్టీ ఎంఎల్‌ఏ అభ్యర్థిగా బుడ్డా రాజశేఖరరెడ్డి

: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు



**ఆత్మకూరు ఫిబ్రవరి24,ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ఎంఎల్‌ఏ అభ్యర్థుల జాబితాను విడుదల చేయడంతో శ్రీశైలం నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు, తెలుగు తమ్ములు పెద్ద ఎత్తున్న బాణసంచారంతో సంబరాలను నిర్వహించుకుంటున్నారు. ముందుగా పట్టణంలోని ఎన్‌టిఆర్ సర్కిల్ కూడలీలో తెలుగు యువత విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పస్పిల్ మున్నా, రాష్ట్ర మైనార్టీ నాయకులు నాగూర్‌ఖాన్‌ల ఆధ్వర్యంలో బాణసంచారంతో సంబరాలను నిర్వహించారు. సీనియర్ పార్టీ నాయకులు శ్రీశైలం దేవస్థానం మాజీ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, తెలుగు యువత నాయకులు సతీష్‌బాబు, మాజీ ఉపాధ్యాక్షులు పుల్లారెడ్డి, రాంమూర్తి, అమలాపురం మాజీ సర్పంచ్ రవీంద్ర, ఇందిరేశ్వరం యువ నాయకులు వెంకటరావులతో పాటు పలువురు సీనియర్ నాయకులు కలసి కర్నూలు - గుంటూరు జాతియ రహదారిపై బాణ సంచారం చేశారు. అనంతరం మైనార్టీ జిల్లా సెల్ నాయకులు కలిముల్లా, కొయహోటల్ మున్నా కలసి బాణ సంచారం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో అభివృద్ధి చేసిన మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి తెలుగుదేశం పార్టీలో మళ్లీ అవకాశం ఇవ్వడం హర్శించదగ విషయమన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి పార్టీ ఆదిస్టానంలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని వివరించారు. త్వరలో జరగబోయో ఎన్నికల్లో శ్రీశైలం నియోజకవర్గంలో మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి అత్యదిక మోజార్టీతో గెలిపించుకుంటామని వివరించారు.

**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కృతజ్ఞతలు..**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రాష్ట్ర మాజీ మంత్రి యువ నాయకుడు నారా లోకేష్‌కు శ్రీశైలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో ఎంఎల్‌ఏ అభ్యర్థి బరిలో నిలిచేందుకు అవకాశం కలి ్పంచినందుకు పార్టీ పెద్దలకు మరోసారి ప్రత్యేకాభినందనలు తెలిపారు.

## అటవీశాఖ కార్యాలయంలో శివస్వాములు నిరసన

: రెండు రోజులు సమయం ఇస్తే మీ సమస్యలు పరిష్కరిస్తాం

: శివభక్తులతో నిరసనతో దద్దరిల్లిన ఆత్మకూరు పట్టణం

: భక్తుల నుంచి అధిక వసూలు చేసే ్త నిబందనలను తొలగించాలి

: రాష్ట్ర అటవీశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ

**ఆత్మకూరు ఫిబ్రవరి24,ప్రభాతవార్త:**



అధ్యాత్మిక జీవితంతో చేసిన పాపాలను తొలగించుకునేందుకు శివమాల ధారణ ధరించి ఇరుముడితో మల్లన్న స్వామిని ఆశీస్సుల కోసం పాదయాత్రగా తరలి వెళ్తున్న శివస్వాముల నుంచి పర్యావరణం పేరుతో అటవీశాఖ అధికారులు కొత్త నిబందనలు తీసుకోని వస్తున్న విషయాలను దృష్టిలో ఉంచుకోని శనివారం పట్టణంలో శివస్వాములు పెద్ద ఎత్తున్న అటవీశాఖ కార్యాలయం వరకు రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విశ్వహిందు పరిషత్ నాయకుల ఆధ్వర్యంలో అటవీశాఖ కార్యాలయంలో దాదాపు గంట సేపు ధర్నాను కొనసాగించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన సప్తశివాలయాలకు వెళ్లే భక్తాదుల నుంచి డబ్బులు వసూలు చేసే పక్రియ అటవీశాఖ అధికారులు ఎందుకు నిబందనలు అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. శివరాత్రి, కార్తీకమాసం, ఉగాది పర్వదినంకు నల్లమల సప్తశివాలయాలో దేవుని ఆశీస్సులు తీసుకునేందుకు భక్తాదులు ఇతర ప్రాంతాల నుంచి ఇరుముడితో పాదయాత్రగా తరలి వస్తారని వివరించారు. భక్తాదుల మనోబావాలు దెబ్బతిస్తే చూస్తే ఉరుకునే ప్రసక్తే లేదని అటవీశాఖ అధికారులకు ఘాట్‌గా హెచ్చరించారు. పలు డిమాండ్లతో విశ్వహిందు పరిషత్ నాయకులు అందించిన ఫిర్యాదును ఆత్మకూరు రేంజర్ పట్టాబి, యాంటిపోచింగ్, బైర్లూటి రేంజర్ సుబాష్, అకౌంటెంట్ సూపరిడెంట్ చాంద్‌బాష, డివిజన్ సూపరిడెంట్ దివకర్‌లకు పలు అంశాలతో వినతి పత్రం అందజేశారు. రెండు రోజులో ఈ విషయాని అటవీశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపుతామని భరో కల్పించడంతో శివభక్తులు వెనుతిరిగారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్ నాయకులు లాయర్ సుదర్శనం, శకునాల శివరామకృష్ణ, శ్రీధర్‌గుప్త, వాసుదేవారెడ్డి, శివస్వాములు, అటవీశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## ఆర్యవైశ్యుల అభివృద్ధి మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా సాధ్యం

: కొప్పరపు రవిప్రసాద్ శ్రీశైలం ఎంఎల్‌ఏ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల హర్శం

**ఆత్మకూరు ఫిబ్రవరి24,ప్రభాతవార్త:**



శ్రీశైలం నియోజకవర్గంలో ఆర్యవైశ్యుల అభివృద్ధి మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డితోనే సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు కొప్పరపు రవిప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ స్థానాలలో అభ్యర్థుల జాబితాను విడుదల చేసి శ్రీశైలం నియోజకవర్గంలో మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పేరు ప్రకటించడం హర్శించదగ్గ విషయమని తెలిపారు. నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాల ప్రజలతో కలసి రాజకీయం చేస్తున్న మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిని ప్రజలు మళ్లీ ఎంఎల్‌ఏగా గెలిపించుకునేందుకు సిద్దంగా ఉన్నారని గుర్తు చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో చేసిన అభివృద్ధి నియోజకవర్గంలో నేటికి ప్రజల ముంగిట నిలచిందని గుర్తు చేశారు. నియోజకవర్గానికి శాశ్వితమైన అభివృద్ధి పనులు చేయడంతోనే పార్టీ ఆదిస్టానం ఎంఎల్‌ఏ అభ్యర్థిగా టికెట్ ఇవ్వడంతో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ పెద్దలకు, జిల్లా నాయకులకు, నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వాల్మీకి బోయ చైతన్యసభ వాయిదా

**కౌతాళంరూరల్, ఫిబ్రవరి24, ప్రభాతవార్త;**



ఈనెల 25వ తేదీన నిర్వహించాల్సిన వాల్మీకి బోయల చైతన్య సభను అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు వాల్మీకి బోయల చైతన్యసభ నిర్వాహకులు చిరుతపల్లి చిన్న వీరన్న తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ త్వరలోనే నియోజక వర్గ వాల్మీకి పెద్దలు, యూత్ ఆధ్వర్యంలో వాల్మీకి బోయల ఎస్టీ సాధనకై పెద్ద ఎత్తున నిర్వహించబోతున్నామన్నారు. త్వరలోనే తేదీని ప్రకటిస్తామని చెప్పారు. ఈ విషయాన్ని వాల్మీకి సోదరులు గమనించాలన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

; టీడీపీ నాయకులు కొట్రేష్‌గౌడ్



**కౌతాళంరూరల్, ఫిబ్రవరి24, ప్రభాతవార్త;** యువత క్రీడల్లో రాణించాలని టీడీపీ నాయకులు కొట్రేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ఉరుకుంద గ్రామంలో జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి హెచ్.కొట్రేష్‌గౌడ్ స్వగృహంలో తిమ్మాపురం గ్రామ క్రీడాకారులకు క్రికెట్ టీంకు క్రికెట్ కిట్‌ను అందించారు. ఈ సందర్భంగా కొట్రేష్‌గౌడ్ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకుఉ చిరుతపల్లి శివప్పగౌడ్, తిమ్మాపురం పెద్ద ఉసేని, తిమ్మాపురం ఉలిగయ్య, రమేష్, వీరేష్, తిమ్మాపురం ఐ టీడీపీ నాయకులు ఉసేని తదితరులు పాల్గొన్నారు.

## విలువలుకు,క్రమశిక్షణకు మారుపేరు కేజీఆర్ కళాశాల

- ప్రిన్సిపాల్ సదాశివమూర్తి



**బనగానపల్లె, ఫిబ్రవరి24, ప్రభాతవార్త:** విలువలతో కూడిన విద్య,క్రమశిక్షణకు మారుపేరు కంకర గుర్రెడ్డి కళాశాల అని ఆ కళాశాల ప్రిన్సిపాల్ సదాశివమూర్తి పేర్కొన్నారు.శనివారం కేజీఆర్ కళాశాల నందు రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు సభను మొదటి సంవత్సరం చదువున్న విద్యార్థులు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి కేజీఆర్ కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు కీ.శే.లు కంకర గుర్రెడ్డి తనయుడు,కళాశాల కరస్పాండెంట్ కె.రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.తల్లిదండ్రులు ఎంతో బాధ్యతగా పిల్లలు ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని కళాశాలలకు పంపించడం జరుగుతుందని తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకుని పిల్లలు మంచి ప్రవర్తనతో మంచి విద్యను అభ్యసించి ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అబ్బాస్,నాగేశ్వరరెడ్డి,రామకృష్ణుడు,ప్రసాద్,చంద్రయ్య,విద్యార్థినిలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దైవసంకల్పంతోనే ప్రశాంత జీవితం

**బనగానపల్లె, ఫిబ్రవరి24, ప్రభాతవార్త:**



దైవసంకల్పంతో ప్రశాంతమైన జీవితం కొనసాగించవచ్చునని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు,బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ యువతనేత కాటసాని ఓబుళరెడ్డి అన్నారు.శనివారం పట్టణం లోని పెండేకంటినగర్‌లో యాగంటపల్లె గ్రామ వైసీపీ నాయకులు బండి బ్రహ్మనందరెడ్డి,సతీమణి యాగంటిపల్లె గ్రామ సర్పంచ్ బండి వరలక్ష్మి నూతనంగా నిర్మించిన గృహప్రవేశానికి హాజరై ప్రత్యేక పూజలు యువనేత కాటసాని ఓబుళరెడ్డి నిర్వహించారు.అలాగే అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,అవుకు జెడ్పీటీసీ సభ్యులు చల్లా శ్రీలక్ష్మిలు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## మూడు గ్రామాల్లో బీజేపీ ప్రజా పోరు యాత్ర

**బనగానపల్లె, ఫిబ్రవరి24, ప్రభాతవార్త:**



బనగానపల్లె మండలంలోని చెరువుపల్లె, రామతీర్థం,బీరవోలు గ్రామాల్లో శనివారం బనగానపల్లె నియోజకవర్గ బీజేపీ కనీ ్వనర్ బీవీ సుబ్బారెడ్డి ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించారు. ప్రజాపోరు కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.లింగన్న, బనగానపల్లె బీజేపీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి,పార్టీ మండలశాఖ అధ్యక్షులు యాదగిరి,జిల్లా ప్రధాన కార్యదర్శి శివన్న యాదవ్,కోవెలకుంట్ల మండల శాఖ అధ్యక్షులు రవితేజారెడ్డి,వెంకటేశ్వర్లు,శ్రీరాములు, శివరామిరెడ్డి ,కోవెలకుంట్ల సుధాకర్‌రెడ్డి,మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు జాహీద్ అహమ్మద్,రాజశేఖర్‌రెడ్డి,మండల కార్యదర్శి మహేష్,బీజేపీ పార్టీ ఇతర ముఖ్యనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిమాత ఆలయ ఈవో కామేశ్వరి బాధ్యతల స్వీకరణ

**బనగానపల్లె, ఫిబ్రవరి24, ప్రభాతవార్త:**



బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిమాత ఆలయ నూతన కార్యనిర్వాహణాధికారిగా కామేశ్వరి శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఈవో కామేశ్వరి,ఆలయ మాజీ చైర్మన్ పిఆర్ వెంకటేశ్వరెడ్డితో కలిసి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు.ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఈవో కామేశ్వరికి సూచించారు.చౌడేశ్వరిమాత ఆలయ ఈవోగా ఉన్న విఎల్ఎన్ రామానుజన్‌ను నంద్యాల పట్టణంలోని ఆలయానికి రెగ్యులర్ ఈవో బదిలీ అయినట్లు తెలిసింది. వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,ఆలయ అర్చకులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మైనార్టీ విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఇదేనా..

**ఆదోని రూరల్,ఫిబ్రవరి 24;ప్రభాతవార్త** మైనార్టీ విద్యార్థుల పట్ల వైకాపా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఇదేనా అని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు అన్నారు. శనివారం టిఎన్ఎస్ఎఫ్ ఆద్వర్యంలో మండల పరిధిలోని అరెకల్ గ్రామ సమీపాన ఉన్న మైనార్టీ ఐటిఐ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా హయాంలో నియోజకవర్గంలో 45శాతం ఉన్న మైనార్టీలను దృష్టిలో ఉంచుకుని అధిక శాతం వెనుకబడిన నేపథ్యంలో మైనార్టీలను విద్యపరంగా అందలం ఎక్కించాలనే సంకల్పంతో నాడు రూ.3,91,56,000లతో ఐటిఐ కళాశాల నిర్మాణం చేపట్టగా నిర్మాణం పూర్తయి నాలుగేళ్లు కావస్తున్నా వైకాపా ప్రభుత్వం,సిఎం జగన్ నా మైనార్టీలు అంటూ విద్యార్థుల మేనమామ అంటూ సభల్లో నీతి మాటలు వలకబోస్తూ చేతల్లో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. టిఎన్ఎస్ఎఫ్ జిల్లా నాయకులు రమేష్,ఆదోని నియోజకవర్గ అధ ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సూర్యలు మాట్లాడుతూ మైనార్టీల పట్ల నిర్లక్ష ్యంగా వ్యవహరిస్తూ కళాశాలకు టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించక,సౌకర్యాలు ఏర్పాటు చేయలేక 4ఏళ్లు భవనానికి తాళాలు వేసి పాడుబడ్డ భవనంలా నిరుపయోగంగా మార్చిన ఘనత ఈ వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు,ఎమ్మెల్యే సాయి స్పందించి ఐటిఐ కళాశాలకు సిబ్బందిని నియమించి సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని లేనిపక్షంలో సంబంధిత అధికారుల కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ మండల నాయకులు గణేష్,సాయికుమార్,నాయకులు మెహబూబ్, కిషోర్, సాయి, తాహేర్, ఇర్ఫాన్,అర్మాన్,సొహైల్,చిన్న,రమేష్,అభి,రాజు,రఘు,మనోజ్,విష్ణు తదితరులున్నారు.

## యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలి

**:- ఆలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త విరుపాక్షి**

**ఆలూరు,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** యువత క్రీడల పట్ల ఆసక్తిని కనబరచాలని ఆలూరు నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ విరుపాక్షి అన్నారు. ఆలూరు పట్టణానికి చెందిన రసూల్,నరసింహ, విజయ్‌లు రాష్ట్ర స్థాయి క్రికెట్‌కు ఎంపికైనందున ఆలూరు నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ విరుపాక్షి రూ.20వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా విరుపాక్షి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు వెళ్లేందుకు యువ క్రీడాకారుల ఆర్థిక పరిస్థితి చాలా దారుణంగా ఉందని తన దృష్టికి రావడంతో యువకులకు రూ.20వేలు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. వారికి అన్నివిధాల సహాయ,సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ద్వారా క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహిస్తున్నారన్నారు. నైపుణ్యం కలిగి ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేని క్రీడాకారులకు సహాయం చేయడానికి సిద్దంగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగ,హరి,రామాంజి,భాను,హజి,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## భారతాల పౌర్ణమి సంధర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు

**నందికొట్కూరు,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** పట్టణంలో వెలసిన కొలిచే వారికి కొంగు బంగారమైన శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవి ఆలయంలో భారతాల పౌర్ణమి సంధర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం నుండే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని అభిషేకాలు, పూజలు చేశారు. ప్రతి ఏటా సాంప్రదాయంగా నిర్వహించే జ్యోతులను శ్రీవినాయక దేవాలయం నుండి అమ్మవారి గుడి వరకు ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వహకులు, భక్తులు పాల్గొన్నారు.

## కోసిగిలో ముమ్మరంగా సిసిరోడ్ల నిర్మాణ పనులు

**:-రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మురళిరెడ్డి**

**కోసిగి,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోసిగిలోని 4వ సచివాలయం నందు సిసిరోడ్ల నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.గతంలో ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 9వ వార్డు కాలనీ వాసులు కాలనీలో సిసిరోడ్లు వేయాలని ఎంఎల్‌ఏను కోరారు.ఇందులో భాగంగా ఎంఎల్‌ఏ గడప-గడపకు కార్యక్రమ ప్రత్యేక నిధులను మంజూరు చేయించారు.ఈ నిధులతో సిసి రోడ్లు వేస్తున్నారు.ఎన్‌టిఆర్ కాలనీలో సుమారు రూ.30 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను వైసిపి మండల అధ్యక్షులు మురళిమోహన్‌రెడ్డి శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా కోసిగిని అభివృద్ధి చేస్తామని ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి సహాయంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి ఈరన్న,నాడిగేని వీరేష్,బసిరెడ్డి,నరసింహులు,వీరారెడ్డి, అయ్యప్ప,ప్రసాద్,ప్రతాప్,గ్యాంగ్ ఈరన్న,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జలజీవన్ మిషన్ కింద మూడు తాగునీటి బోర్లు

**:- వైస్ ఎంపిపి ముత్తమ్మ**

**పెద్దకడుబూరు,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో జలజీవన్ మిషన్ కింద మూడు తాగునీటి బోర్లు వేయించడం జరిగిందని వైస్ ఎంపిపి ముత్తమ్మ శనివారం విలేకర్లకు తెలిపారు. గ్రామంలో తాగునీటి ఎద్దడి ఉన్నందున ప్రజల విజ్ఞప్తి మేరకు తాగునీటి బోర్లు వేయించడం జరిగిందన్నారు. వేసవికాలంలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండ తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెల ఫెడరేషన్ జిల్లా డైరెక్టర్ కెపి యల్లప్ప,నీటి సంఘం అధ్యక్షుడు లింగన్నగౌడ్,సోమప్ప,మదిరె రాముడు,బ్రహ్మయ్య,వీరేష్,గంగాధర్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరకబండ్ల ఎద్దుల పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం

**ఆస్పరి,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** మండల పరిధిలోని అట్టేకల్ గ్రామంలో శ్రీ దస్తగిరి స్వామి 33వ ఉరుసు సందర్భంగా గ్రామ సర్పంచ్ లత్‌శ్రీ,గ్రామపెద్దల ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి గిరకబండి ఎద్దుల పోటీలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది దస్తగిరి స్వామి ఉరుసు పురస్కరించుకుని రైతుల కళ్లల్లో ఆనందం నింపేందుకే ఇలాంటి గిరకబండి పోటీలు నిర్వహిస్తామన్నారు. ముమ్ముందు కూడా ఇలాంటి పోటీలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఆ భగవంతుడు ప్రజలపై ఎల్లవేళల కాపాడాలన్నారు. ఈ పోటీలలో 26జతల ఎద్దులు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో 3583మీటర్లు లాగి ఎమ్మిగనూరు మండలం గుడికల్ గ్రామానికి చెందిన నల్లయ్య ఎద్దులు మొదటి స్థానంలో నిలిచాయి. మొదటి బహుమతిగా రూ.20,116లు దాతలు సర్పంచ్ లత్‌శ్రీ,మాజీ ఎంపిటిసి శివకుమార్‌లు అందచేశారు. రెండో బహుమతి పసులేట్ రమణయ్య ఎద్దులు రూ.15,116లను దాత ఆలూరు వైసిపి ఇంచార్జ్ విరుపాక్షి,మూడో బహుమతి పులికొండ గ్రామానికి చెందిన పాలేగారి రంగస్వామి నాయుడు ఎద్దులు రూ.10,116లు,నాల్గో బహుమతి అర్థగేరి గ్రామానికి చెందిన సురేష్ ఎద్దులకు రూ.8,116లు,ఐదో బహుమతి గుడికల్ గ్రామానికి చెందిన రామయ్య ఎద్దులు రూ.5,116లు,ఆరో బహుమతి ఆస్పరి మండలంలోని వలగొండ గ్రామానికి చెందిన ఈరన్న ఎద్దులు రూ.3,116లు,ఏడవ బహుమతి గుమ్మరాళ్ల ఉసేని ఎద్దులకు రూ.2,116లు,8వ బహుమతి ఆదోని మండలం నాగనాథనహళ్లి గ్రామానికి చెందిన బర్మరెడ్డి ఎద్దులు రూ.1116ల అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు నోటీసులు ఇచ్చి ఉద్యమాన్ని ఆపలేరు

**ఆలూరు,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు నోటీసులు ఇచ్చి ఉద్యమాన్ని ఆపలేరని ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఆలూరు నాగరాజు అన్నారు. ఫిబ్రవరి నెల 27వ తేదీన ఏపి జేఏసి తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి హాజరు కావద్దంటూ పాఠశాల వద్దకు వచ్చి ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఆలూరు నాగరాజుకు నోటీసులు అందచేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరితో ఉంటూ ఉద్యోగులను కక్ష్యసాధింపులకు గురి చేయడం తగదన్నారు. ఉద్యోగ,ఉపాధ్యాయులకు తక్షణమే ఆర్థిక బకాయిలు విడుదల చేయాలన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని,పాత పెన్షన్ విధానాన్ని ఉద్యోగులకు అమలు చేసి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

## బిఎల్‌ఓలు,సెక్టరల్ ఆఫీసర్లకు అవగాహన

**ఆదోని రూరల్,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** ఈవిఎం యంత్రాల పనితీరుపై బిఎల్‌ఓలు,సెక్టరల్ ఆఫీసర్లకు డిఎల్‌పిఓ కార్యాలయ పరిపాలనాధికారి వీరభద్రప్ప శనివారం స్థానిక రెవెన్యూ అసోసియేషన్ భవనంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్,సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు బిఎల్‌ఓలు,సెక్టరల్ ఆఫీసర్లకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 256పోలింగ్ కేంద్రాలకు గాను విడతల వారిగా 158వ పోలింగ్ కేంద్రం నుండి 207వ పోలింగ్ కేంద్రంలో ఉన్న బిఎల్‌ఓలు, సెక్టరల్ ఆఫీసర్లకు ఈవిఎం యంత్రాలు,బ్యాలెట్ యూనిట్,కంట్రోల్‌యూనిట్, వివి ప్యాట్‌ల పనితీరుపై అవగాహన కల్పించారు. ఎన్నికల్లో ఓటర్లు తడబాటుకు గురికాకుండ యంత్రాలపై అవగాహన కలిగి ఉండాలని ఇందుకోసం డెమో ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్లు రాజనాయక్,గోపినాథ్,ఆర్‌అండ్‌బి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు,టౌన్ ప్లానర్ శ్రీనివాసులు,ఎలక్షన్ సీనియర్ సహాయకులు కాసీం తదితరులున్నారు.

## పేద పిల్లలను చదువుల తల్లి దరికి చేరుస్తున్న ఆస్ట్రాలజీ పి.వి.భరత్ శర్మ

**-45 మంది పేద పిల్లలకు కార్పోరేట్ విద్య అంధిస్తున్న దాత**



**నందికొట్కూరు,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** తాను చదివేందుకు పడ్డ ఇబ్బంది పేద పిల్లలు పడకూడదని తన వంతుగా పేద పిల్లలను చదువుల తల్లి దరికి చేస్తున్న ప్రముఖ ఆస్ట్రాలజీ పి.వి.భరత్ శర్మ ఔదార్యానికి పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుంకేసుల గ్రామానికి చెందిన ఒక్కరికి కాదు ఇద్దరికి 45 మంది పేద పిల్లలకు కర్నూలులోని చైతన్య పాఠశాలలో చదివిస్తూ తగిన ఫీజులు చెల్లిస్తు వారికి అండగా నిలుస్తున్నారు. వివరాలలోకి వెళితే నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం మిడుతూరు మండలం సుంకేసుల గ్రామ వాసి ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రముఖ అస్ట్రాలజీ పి.వి.భరత్‌శర్మ మిడుతూరులో 3వ తరగతి వరకు చదువు కొన్న అనంతరం కర్నూలు కట్టమంచి స్కూలులో జనార్ధనరెడ్డి సహకారంతో 10వ తరగతి వరకు చదువు కొని బ్రతుకు తెరువు కోసం హైదరాబాద్ చేరుకొని అక్కడ అస్ట్రాలజీపై పట్టు సాధించి అనదికాలంలోనే మంచి పేరు పొంది ప్రముఖ రాజకీయ,సినీ పరిశ్రమల వారితో ఆయనకు అస్ట్రాలజీ పి.వి.భరత్ శర్మ గా గుర్తింపు లభించింధి. ఎంత స్థాయికి ఎదిగిన తన సొంత గ్రామంలోని పేద విద్యార్థులకు మాతృ శ్రీగాయత్రి పీఠం ద్వారా విద్యను అంధించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.అంతే కాక శ్రీగాయత్రి టూర్ ట్రావెల్స్ ఏర్పాటు చేసి ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నట్లుగా పేరు పొందారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో పెనుమార్పులు తీసుకొని రావడంతో పేద విద్యార్థులకు విద్యను అంధించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు.

## పార్టీ గెలుపు కోసం ప్రతిఒక్కరు కష్టపడి పనిచేద్దాం

**దేవనకొండ,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** మండలంలోని వైసిపి నాయకులు,కార్యకర్తలు కలిసికట్టుగా వైసిపి పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేసి ఆలూరులో వైసిపి జెండా ఎగురవేద్దామని ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త విరుపాక్షి అన్నారు. శనివారం దేవనకొండ మండలంలో పర్యటించారు. ముందుగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో వైసిపి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపోహలు ఎవరూ పెట్టుకోవద్దని గ్రామ నాయకులకే ప్రాధాన్యతను ఇస్తామని వెల్లడించారు. అందరూ పార్టీ బలోపేతానికి,అభివృద్దికి పనిచేయాలన్నారు. కరివేముల గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఆస్తి నష్టం వాటిల్లిన కటిక మోహన్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.15వేలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం లక్కందిన్నె,ఐరనబండ బిసెంటర్,గుమ్మరాళ్ల గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల వైసిపి నాయకులను,ప్రజా ప్రతినిధులను కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేసిఎస్ జిల్లా కోఆర్డినేటర్,నియోజకవర్గ పరిశీలకులు తెర్నేకల్ సురేంద్రరెడ్డి,ఎంపిపి భర్త లుముంబా,మండల వైసిపి నాయకులు ప్రభాకర్‌రెడ్డి,కప్పట్రాళ్ల దివాకర్‌నాయుడు,హంపిరెడ్డి,ప్రేమనాథ్‌రెడ్డి ,నిజాల్‌రెడ్డి,హర్షవర్ధన్‌రెడ్డి,నరసింహయ్య స్వామి,ఎల్‌కె శ్రీనివాసులు,ఆనంద్,చంద్రన్న,గఫూర్,రామాంజనే యులు, ప్రతాప్,తిరుమలేష్ నాయుడు,వైసిపి మైనార్టీ గౌరవ అధ్యక్షులు యూసుఫ్ భాష,వడ్డే ఉరుకుందు,జనార్ధన్,చిన్నరెడ్డి పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్ష రాసే అభ్యర్థులకు బస్సు సౌకర్యం

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి24, ప్రభాతవార్త;** మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు, కర్నూలు ప్రాంతాల్లో ఆదివారం గ్రూప్-2 పరీక్ష రాసే అభ్యర్థులకు ఆదోని డిపో నుంచి బస్సు సౌకర్యం కల్పించినట్లు డిపో మేనేజర్ మహ్మద్‌రఫిక్ శనివారం తెలిపారు. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా బస్సులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గ్రూప్-2 అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9959225797, 9959166566 నంబర్‌లను సంప్రదించాలన్నారు.

## వైభవంగా చిట్యాల ఉరుసు

**క్రిష్ణగిరి,ఫిబ్రవరి24,ప్రభాతవార్త :** మండల పరిదిలోని చిట్యాల గ్రామంలో వెలిసిన తాత లాలుస్వామి ఉరుసు ఉత్సవాలు శని వారం అత్యంత వైభవంగా కన్నుల పండగగా జరిగాయి.వేకువజాముననే స్వామి వారి గుర్రం పై ఉత్సవమూర్తిని ఉంచి స్వామివారి అత్యంత పవిత్రమైన గంధంను గ్రామ పురవీధుల గుండా తీసుకొని వచ్చారు.రెండు దర్గాల వద్ద గంధంను ఇచ్చి ముస్లిములు హిందువులు మత సామరస్యంతో భక్తిశ్రద్దలతో ప్రార్థనలు నిర్వహించారు.స్వామి వారి కృప తమపై ఉండి గ్రామంలో పిల్లపాపలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు.పా డిపంటలు పండి గ్రామం,తమ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.ఈ ఉత్సవ కార్యక్రమంలో పిల్లలు,స్త్రీలు,పురుషులు,ముసలివారు పాల్గొని ఉత్సవాలు చూసి తరించారు.ఈ ఉత్సవ కార్యక్రమాలు హాజరైన అందరకు దాతలు గ్రామపెద్దల సహకారంతో బోజన సదుపాయంను కల్పించారు.ఈ ఉరుసు ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు తలెత్తకుండా వెల్దుర్తి సి.ఐ,క్రిష్ణగిరి యస్.ఐ చంద్రశేఖర్‌రెడ్డి గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అల్తాఫ్ కుటుంబానికి ఆర్థికసహాయం చేసిన హెల్పింగ్‌హ్యాండ్స్

**వెల్దుర్తి,ఫిబ్రవరి24,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణానికి చెందిన మధ్యతరగతి కుటుంబీకుడు బైక్ మెకానిక్ అయిన అల్తాఫ్ కులాంతర వివాహం చేసుకొని భార్య తనకున్న కుమార్తె,3 నెలల కుమారుడుతో సాఫిగా జీవనం సాగిస్తున్న తరుణంలో అంతుపట్టని వ్యాధి ఆ కుటుంబంలోని చిన్నారికి సోకింది.తన 3 నెలల కుమారుడి వైద్యానికై తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు శనివారం తనవంతుగా కొంత నగదును అల్తాఫ్‌కు ఆర్థికసహాయంగా అందించారు.తనకున్న పరిచయస్థులకు,మిత్రులకు,సోషల్‌మీడియాలో అల్తాఫ్ కుటుంబానికి ఆసరాగా నిలవాలని కోరారు.సహాయం చేయదలచిన వారు 9908823443 నెంబర్‌కు ఫోన్‌పే చేయాలని ఆయన వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖాదర్‌బాష,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ఉద్యోగికి పదోన్నతి

**మహానంది, ఫిబ్రవరి 24, ప్రభాతవార్తః** మహానంది క్షేత్రంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఓ వెంకటేశ్వరుడికి ఆలయ ఏఈఓగా పదోన్నతి కల్పిస్తున్నట్లు ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. అందులోభాగంగా ఆలయ ఈఓ పదోన్నతి నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నిరసనలు తెలిపితే అరెస్టులా.... ఇదెక్కడి న్యాయం

**- ముస్లిం మైనార్టీ నాయకులు**

**నంద్యాల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** సమస్యలను పరిష్కరించాలని నిరసన తెలిపితే అరెస్టులా... ఇదెక్కడి న్యాయమని ముస్లిం మైనార్టీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. నంద్యాల డీసీసీ జనరల్ సెక్రటరీ సయ్యద్ రియాజ్ బాషాను అరెస్టు చేసి నిర్బంధించడాన్ని నంద్యాల ముస్లిం మైనార్టీ నాయకులు ముస్తాక్‌బాషా, మాలిబాషా, యూనుస్‌తో పాటు శివరామిరెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీధర్, వివిధ పార్టీల నాయకులు ఖండించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 25వేలకు పైగా డీఎస్సీ పోస్టులు ఖాళీగా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం కేవలం 6వేల డీఎస్సీ పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్.షర్మిల నేతృత్వంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల డీసీసీ జనరల్ సెక్రటరీని ముందస్తుగా అరెస్టు చేసి నిర్బంధించడం ఎంతవరకు సబబు అన్నారు. తెల్లవారుజామున 4గంటలకు అరెస్టు చేసి సాయంత్రం వరకు పోలీసుల నిర్బంధంలో ఉంచడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో నిరసనలు తెలపాలనుకుంటే పోలీసులతో అరెస్టు చేయించి అణచివేయాలని చూడడం ఎంతవరకు సబబు అన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో ఎలాంటి నోటిఫికేషన్లు ఇవ్వకుండా యువతను మోసం చేస్తుందని తూతూమంత్రంగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి చేతులు దులుపుకోవాలని చూస్తుందని, ఎవరైనా ప్రశ్నిస్తే. నిరసనలు తెలపాలని చూస్తే వారిని అరెస్టు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ముస్లిం సంఘాలు, రాజకీయపార్టీల నాయకులుగా తాము రియాజ్ బాషా అరెస్టును ఖండిస్తున్నామన్నారు.

## జోరుగా సోమనాధ్ సైకిల్‌యాత్ర

**నందవరం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్తః** మాచాని సోమనాధ్ సైకిల్ యాత్ర నియోజకవర్గంలో ప్రచారం జోరుగా సాగుతుంది. ఇదివరకు గోనెగండ్ల, ఎమ్మిగనూరు పట్టణంలో ఆయన ప్రచారం చేపట్టారు. మండల కేంద్రమైన నందవరం నుండి కనకవీడు గ్రామం వరకు శనివారం సైకిల్‌యాత్ర చేపట్టారు. ప్రజలు ఉత్సాహంగా పాల్గొని చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా ఆయన గ్రామాల్లో మండలంలోను చాపకింద నీరులా ప్రజల్లో పుంజుకుంటున్నారు. వైకాపా ప్రభుత్వం ఎమ్మిగనూరు నియోజకవర్గానికి సిట్టింగ్ ఎమ్మెల్యేకు టిక్కెట్ ఇవ్వకుండా బిసి మహిళకు వైసీపీ అభ్యర్థిగా ఎన్నుకున్నారు. అప్పటి నుండి టిడిపి నాయకులకు అయోమయ పరిస్థితి నెలకొంది. టిడిపి అభ్యర్థికి బిసి టిక్కెట్ ఇస్తున్నారని టిడిపి అభ్యర్థిగా పోటీచేసేందుకు మాచాని సోమనాధ్ ఉత్సాహంగా ప్రజల్లో పాల్గొంటున్నారు. నందవరం మండలంలో కొందరు ముఖ్య నాయకులు దూరవాణి ద్వారా సోమనాధ్ వర్గంలో చేరేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సోమనాధ్ వర్గీయులు తెలిపారు. త్వరలో టిడిపి అభ్యర్థిగా సోమనాధ్‌ను ప్రకటించడం ఖాయమని తెలుస్తోంది. బివి వర్గాన్ని వీడి సోమనాధ్‌వర్గాన్ని చేరేందుకు సిద్దంగా ఉన్నామని స్పష్టం తెలియపరిచారు. ఉన్నతమైన నాయకత్వాన్ని ప్రజలకు అందించాలన్న టిడిపి అభ్యర్థిగా సోమనాధ్‌ను ప్రకటించాలని కనకవీడు పెద్ద ఈరన్న తెలియజేశారు. కార్యక్రమంలో భారీ ఎత్తున సైకిల్ యాత్రలో టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## హౌస్ సర్జన్లతో ఏపీ మెడికల్ కౌన్సిల్ ఎథిక్స్ అవేర్‌నెస్ ప్రోగ్రాం

**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్తః** కర్నూలు వైద్య కళాశాలలో 2కే 19బ్యాచ్ హౌస్ సర్జన్లతో నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమంలో వైద్యులకు వృత్తి రీత్యా ఎలా అనుసరించాలి అనే దానిపై అవగాహన చేసినట్లు అడిషనల్ డిఎంఈ అండ్ సూపరింటెండెంట్ వి వెంకట రంగారెడ్డి తెలిపారు. నూతన వైద్యులు రోగి వచ్చిన సమయంలో రోగి యొక్క జబ్బు మరియు ట్రీట్‌మెంట్ గురించి వివరంగా నిక్షిప్తంగా పెషెంట్‌కు తెలియపరచాలి. అనంతరం రోగి ఒప్పుకున్న తర్వాత ట్రీట్‌మెంట్‌ను అందించాలని తెలియజేశారు. ఎన్నికోట్లు సంపాదించామని ముఖ్యం కాదని ఎన్ని లక్షల మంది పేద ప్రజలకు మన వైద్యంతో జీవితాన్ని ప్రసాదించామన్నదే మనకు అత్యంత సంతృప్తి కలుగుతుందన్నారు. కర్నూలు మెడికల్ కళాశాల దాదాపు 234 మంది ఇంటర్న్‌లు హాజరయ్యారు. అనంతరం 2కే 19బ్యాచ్ హౌస్ సర్జన్లకు ఎథిక్స్ సర్టిఫికెట్లు ఇచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కర్నూలు వైద్య కళాశాల అడిషనల్ డిఎంఈ అండ్ ప్రిన్సిపాల్ డా.సుధాకర్, ఆసుపత్రి డిప్యూటి సూపరింటెండెంట్ డా. ప్రభాకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.శ్రీహరి, డా.చిట్టి నరసమ్మ డా.రేణుక, 2కే 19 బ్యాచ్ హౌస్ సర్జన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫరూక్ నగర్‌లో బిజెపి ప్రజాపోరు యాత్రకు అపూర్వ స్పందన



**నంద్యాల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధిః** భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటీ పురంధేశ్వరి బిజెపి కేంద్ర అధిష్టానం పిలుపు మేరకు నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఆ పార్టీ కన్వీనర్ అభిరుచి మధు అధ్వర్యంలో ప్రజాపోరు యాత్ర నాల్గవ రోజుకు చేరుకుంది. యాత్రలో భాగంగా పట్టణంలోని ఫరూక్ నగర్‌లో పర్యటించారు. ముస్లీం సోదరులు అత్యధిక సంఖ్యలో ఉన్న ఫరూక్‌నగర్‌లో బిజెపి కన్వీనర్ అభిరుచి మధుకు ఘనస్వాగతం పలికారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధిని అభిరుచి మధు ప్రజలకు వివరించారు. ఫరూక్‌నగర్‌లో ఇంటింటికి తిరుగుతూ బిజెపి సాధించిన విజయాలను వివరించారు. దేశాన్ని సమైక్యంగా ఉంచడానికి మరోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నంద్యాల ప్రాంతం శాంతికి, అభివద్ధికి ప్రతీక అని ఆయన చెప్పారు. నంద్యాలలో పేద ప్రజలు ఇంకా పేదరికంలోనే ఉన్నారని కానీ గెలిచి అధికారంలో ఉన్న నేతలు మాత్రం కోట్లు కూడబెట్టుకుంటున్నారని అభిరుచి మధు విమర్శించారు. ఇటీవల వైసీపీ అధ్వర్యంఓ నిర్వహించిన బస్సు యాత్రలో ఇండియా-పాకిస్తాన్ అంటూ వివాదాస్పద వ్యాఖ్యాలకు శిల్పామోహన్‌రెడ్డి ఇంతవరకు సమాధానం చెప్పకపోవడంలో అంతర్యమేమిటని అభిరుచి మధు ప్రశ్నించారు. అభివృద్ధి అంటే కేంద్రం, అవినీతి అంటే ఆంధ్రప్రదేశ్ అనే చెప్పుకునే దుస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవి, ఆయన తండ్రి శిల్పా మోహన్‌రెడ్డి సేవ ముసుగులో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో బిజెపిని గెలిపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కౌట్టి చంద్రశేఖర్, మహిళా నేతలు స్వాతి, ఉపేంద్ర, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధి నిర్వహణలో అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

**ఆదోని రూరల్,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** ఎన్నికల విధి నిర్వహణలో ప్రతిఒక్క అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదోని ఎన్నికల అధికారి/సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్,ఎస్‌ఎస్‌టి,వివిటి,విఎస్‌టి టీంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల కమీషన్ సూచించిన విధులు,భాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలని సూచించామన్నారు. ఎన్నికల విధులు నాణ్యతతో నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హాసీనా సుల్తానా,డిపూ ్యటీ తహశీల్దార్ రజనీకాంత్ రెడ్డి,డిఎల్‌పిఓ కార్యాలయ పరిపాలనాధికారి వీరభద్రప్ప,ఎంపిడిఓ విజయ శేకర్,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## వెంకటాపురంలో దోమల మందు పిచికారి

**దేవనకొండ,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కె వెంకటాపురం గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబా పాల్గొని సిబ్బందితో దోమల మందు పిచికారి చేయించారు. అలాగే గ్రామంలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీధర్,ఎంఎల్‌హెచ్‌పి గంగాధర్,ఆశా,సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## శ్రీజమ్ములమ్మ ఆలయంలో భారతాల పౌర్ణమి వేడుకలు

**కొత్తపల్లి,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొత్తపల్లిలో భారతాల పౌర్ణమి పురస్కారించుకొని శ్రీ జమ్ములమ్మ దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శనివారం మండల పరిధిలోని వీరాపురం, బావాపురం, వడ్లరామపురం,కురుకుంద,కొత్తపల్లి గ్రామలకు చెందిన ప్రజలు ప్రతి ఏడాది పౌర్ణమి రోజున అమ్మవారికి ఒడి బియ్యం కార్యక్రమాన్ని పల్లా పడగల అయ్యవారి కుటుంబం సాంప్రదాయ బద్దంగా తీసుకొని వచ్చి అమ్మవారికి సమర్పించి కుంకుమార్చనలు, పూల అలంకరణలు చేసి కాయ కర్పూరం సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిఖ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## భీమలింగేశ్వరస్వామికి విశేష పూజలు

**ఆలూరు,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్బంగా స్వామి వారికి పంచామృతాభిషేకం,బిల్వార్చన,మహామంగళారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. శివస్వాముల ఆధ్వర్యంలో శివపార్వతి ఉత్సవ విగ్రహాలను పురవీధుల గూండా ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శివరుద్రయ్యస్వామి,మల్లికార్జున స్వామి,శివస్వాములు, ఆలయ కమిటీ సభ్యులు,ఆలూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ చదువుల రామయ్య వర్ధంతి

**తుగ్గలి,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మారెళ్ల గ్రామంలో చదువుల రామయ్య 32వ వర్ధంతి వేడుకను సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి భీమలింగప్ప,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబీరసూల్,దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు గురుదాస్,సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్‌ల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది. వర్ధంతి సందర్భంగా పేదలకు ఆయన చేసిన సేవను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ స్వర్గీయ చదువుల రామయ్య పేద ప్రజల కోసం ఎన్నో భూ పోరాటాలను చేసి పేదల పక్షాన అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలుక కార్యదర్శి ఉమాపతి,సిపిఐ మండల సహాయ కార్యదర్శి కాశీ నాగరాజు,మండల కార్యదర్శి వినోద్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్యన్నదాన వితరణ పధకంనకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి24,ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకంనకు తిరువూరు వాస్తవ్యులు నల్లనాగు వెంకట్ దంపతులు రూ.1,00,006/-లు విరాళమును పర్యవేక్షకులు నాగారాజుకు అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకొని అనంతరం విరాళాలు అందజేసారు.తదుపరి దాతలకు శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతకు అందజేసారు.

## వైభవంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ

**బేతంచెర్ల,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:** మండల పరిధిలోని శంకరాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయం నందు శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ శనివారం వైభవంగా జరిగింది.గ్రామానికి చెందిన పలువురు విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు,గ్రామ ప్రజలతో కలిసి సుందరంగా తీర్చిదిద్దిన ఆలయంలో సీతా రాములతోపాటు లక్ష్మణ,ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠలు,ఒంటిమిట్ట దేవాలయ వేదపండితులచే నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా సీతారాముల కళ్యాణం,ధ్వజస్తంభ ప్రతిష్ఠ భక్తిశ్రద్దల నడుమ నిర్వహించడం జరిగింది.వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దేవేరుల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని తిలకించి తన్మయులయ్యారు.పలువురు ప్రముఖులు ఆయా పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీదేవి భూదేవి వెంకటేశ్వరస్వామి కళ్యాణం

**చాగలమర్రి,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:** స్థానిక ముత్యాలపాడు బస్టాండ్ సమీపంలో ఉన్న మండల అధ్యక్షులు వీరభద్రుడు నివాసంలో శ్రీదేవి,భూదేవి సమేతే శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి కళ్యాణం శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలందరు సస్యశ్యామలంగా వర్ధిల్లాలని గత ఏడాది స్థానిక శ్రీ వాసవి డిగ్రీ కళాశాలలో శ్రీదేవిభూదేవి సమేత శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని వరుసగా మూడు సంవత్సరాలు నిర్వహించాల్సి ఉండగా రెండవ ఏడాది ఎంపిపి వీరభద్రుడు తన సొంత ఖర్చులతో తన స్వగృహంలోనే కళ్యాణం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు సర్పంచ్ గోవిందయ్య దంపతులు,సింగిల్‌విండో డైరెక్టర్ శ్రీనివాసులు దంపతులు,కుటుంబ స్నేహితులైన రంగయ్య దంపతులు,మెడికల్‌స్టోర్ నాగేంద్ర దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని వేదపండితులు బ్రహ్మశ్రీ కైప వెంకటనరసింహ శాస్త్రి ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య ఉదయం సుప్రభాత సేవ,గణపతి పూజా,స్వస్తివచనం,అభిషేకం,క్షీరాభిషేకం,హోమం,మధ్యాహ్నం స్వామిఅమ్మవార్ల కళ్యాణం,భజాభజీం త్రీలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణంలో జెడ్పీటీసీ లక్ష్మీదేవి,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,రాష్ట్ర డైరెక్టర్ శ్రీ బాలవిద్య,రమణగుప్తా,సుబ్బయ్య,బచ్చు బాబు,మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అక్కడికి వచ్చిన భక్తులందరికి ఎంపిపి వీరభద్రుడు కుటుంబ సభ్యులతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## కార్యకర్తల కోసం ఎందకైనా వెళ్తాం

**- కాటసాని ఓబుళరెడ్డి**

**కొలిమిగుండ్ల,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:** వైసీపీ కార్యకర్తలు,కాటసాని అభిమానుల కోసం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుటుంబం ఎందకైనా వెలుతుందని వైఎస్సార్‌సీపీ యువనేత,ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు కాటసాని ఓబుళరెడ్డి పేర్కొన్నారు.శనివారం కొలిమిగుండ్ల మండలం కల్వటాల గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పోసా అమర్‌నాథ్‌రెడ్డి నూతన గృహప్రవేశ వేడుకల్లో కాటసాని ఓబుళరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలతో ఆయన మాట్లాడారు.వైసీపీ నాయకులు పోసా అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో యువనేత కాటసాని ఓబుళరెడ్డికి ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి,కడప జిల్లా ఒద్దిరాళ్ల మండలం మాజీ ఎంపిపి అల్లె ప్రభావతమ్మ,గొర్విమానుపల్లె ఎంపిటిసి పులిప్రకాష్‌రెడ్డి,లాయర్ మహేశ్వరరెడ్డి,ఎర్రగుడి వైఎస్సార్‌సీపీ నాయకులు యాపర్ల వెంకటేశ్వరరెడ్డి,కోట జగమేశ్వరరెడ్డి,పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాగంటిపల్లె నుంచి పాతపాడు వరకు శిథిలావస్థకు చేరుకున్న రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టాలి

**- బీజేపీ బనగానపల్లె అసెంబ్లీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి**

**బనగానపల్లెరూరల్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని యాగంటిపల్లె గ్రామం నుంచి పాతపాడు మీదుగా గుత్తికి వెళ్లే రహదారి శిథిలావస్థకు చేరుకోవడం జరిగిందని యుద్ధప్రాతిపదికన వెంటనే మరమ్మతులు చేపట్టాలని భారతీయ జనతాపార్టీ బనగానపల్లె అసెంబ్లీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం పట్టణంలోని స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ నందు అధికారులకు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో భాగంగా బీవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె నుండి యాగంటికి వెళ్లే రహదారిలో గల యాగంటిపల్లె నుంచి పాతపాడు వరకు ఉన్న రహదారి పూర్తిగా అస్తవ్యస్తంగా తయారై గుంతలమయమైందన్నారు.దీంతో యాగంటి దేవస్థానానికి వెళ్లే భక్తులతోపాటు గుత్తికి వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నరన్నారు.అదే విధంగా మార్చి 8వ తేదిన మహాశివరాత్రి పండుగ సమీపిస్తున్న వేళ ప్రయాణికులతోపాటు భక్తులు పెద్దఎత్తున యాగంటి క్షేత్రాన్ని సందర్శించుకోవడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.కావునా ఆర్‌అండ్‌బీ అధికారులు ఈ సమస్య పై దృష్టిపెట్టి ప్రయాణికుల,భక్తుల సౌకర్యార్థం గుంతలను పూడ్చాలని ఆయన ఆర్‌అండ్‌బీ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శివరామిరెడ్డి,బీజేపీ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ హరికృష్ణ,బీజేపీ మండల కార్యదర్శి శ్రీరాములు,కర్రా సుబ్బారెడ్డి,ఓబీసీ మండల అధ్యక్షులు సురేష్,నందివర్గం బీజేపీ నాయకులు రాజశేఖర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేలబిలం మల్లేశ్వరస్వామి పల్లకి ఉత్సవం

**కొలిమిగుండ్ల,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం నేలబిలం మల్లేశ్వరస్వామి ఆలయంలో శనివారం రాత్రి పల్లకి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఆలయ కమిటీ,ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో శనివారం పౌర్ణమిని పురస్కరించుకుని విశేష పూజలు,అభిషేకాలు నిర్వహించారు.అనంతరం పార్వతిసమేత నేలబిలం మల్లేశ్వరస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేక పల్లకిలో ఉంచి పూజలు నిర్వహించారు.ఆలయ మాడవీధుల్లో పల్లకి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## పశుగ్రాసం,నీటి కొరతతో.. అల్లాడుతున్న మూగజీవాలు

**గోనెగండ్ల ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** గ్రాసం,తాగునీటి కోసం మూగజీవాలు అల్లాడిపోతున్నాయి.పంట పొలాలు,కాలువ గట్ల వెంట మూగజీవాలు మేత కోసం వెంపర్లాడే పరిస్థితి నెలకొంది.ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పచ్చి గడ్డి కాదు కదా ఒట్టి మేత కూడా కనిపించడం లేదు.దీంతో ఇండ్ల దగ్గర కూడా పశువులకు సరిపడా గ్రాసం,నీరు లభించడం లేదు. చాలా మంది రైతులు గ్రాసం నీటి కొరత కారణంగా పశువులను కబేళాలకు తరలిస్తున్నారు.ట్రాక్టర్ గ్రాసం రూ.15వేల నుంచి రూ.18వేల వరకు పలుకుతోంది.రాయచూరు,బళ్లారి,నందికొట్కూరు,ప్రాంతాల నుంచి పశువుల యజమానులు గ్రాసాన్ని దిగుమతి చేసుకుంటున్నారు.గోనెగండ్ల మండలంలో ఆవులు,ఎద్దులు,25,530,బర్రెలు 5,903,గొర్రెలు,55,257,మేకలు 887,కోళ్లు,బాతులు 35,665లు ఉన్నాయి.మండుటెండలో మూగజీవాలు తాగునీటి కోసం తాపత్రయం పడటం రైతుకు కన్నీరు తెప్పిస్తోంది.

-ః పత్తి,మిరప,పంటల **సాగుతో...ః**-గోనెగండ్ల,నందవరం, మంత్రాలయం,ఎమ్మిగనూరు, పెద్దకడుబూరు, కోసిగి, మండలాల్లో ఎక్కువగా ఈ ఏడాది పత్తి,మిరప,పంటలు సాగు చేశారు.దీంతో గ్రాసం కొరత ఏర్పడింది.చాల మంది రైతులు గ్రాసం నీటి కొరత కారణంగా పశువులను కబేళాలకు తరలిస్తున్నారు.ఈ ఏడాది వరి,వేరుశనగ,పంటలను రైతులు ఎక్కువగా సాగు చేయకపోవడంతో వాటి ధర విపరీతంగా పెరిగింది.వరి,వేరుశనగ పంట ఎక్కువగా సాగు చేసిన చోట నుంచి గ్రాసం రైతులు దిగుమతి చేసుకుంటున్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ

:- పత్తికొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెఈ శ్యాంబాబు



**తుగ్గలి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి.. పేదప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ.. అని పత్తికొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెఈ శ్యాంబాబు అన్నారు. శనివారం మండల పరిధిలోని కడమకుంట్ల, లంకాయపల్లి గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పత్తికొండ టిడిపి ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆ పార్టీ సీనియర్ నాయకుడు తుగ్గలి నాగేంద్ర, మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడులతో పాటు స్థానిక టిడిపి శ్రేణులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేసి జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కెఈ శ్యాంబాబు మాట్లాడుతూ మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమన్నారు. తెదేపా అధికారం చేపట్టిన తర్వాత మేనిఫెస్టో ప్రకారం యువతకు ఉపాధి, మహిళలకు మహాశక్తి పథకం ద్వారా ఏడాదికి ఒక్కొక్కరికి రూ.18వేలు, తల్లికి వందనం ద్వారా ప్రతి తల్లికి ఏడాదికి రూ.15వేలు, దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత పథకం ద్వారా రైతుకు ఏడాదికి రూ.20వేలు అనేక కార్యక్రమాలు అమలు చేసి ప్రజలను కష్టాల నుంచి గట్టెక్కిస్తామన్నారు. దీంతో రానున్న ఎన్నికల్లో టిడిపి పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట్రాముడు, ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు చౌదరి, మనోహర్ చౌదరి, ఎద్దులదొడ్డి శ్రీనివాస్‌గౌడ్, చక్రపాణి, బాలన్న, కొత్తూరు శ్రీరాములు, స్థానిక తెదేపా నాయకులు మాజీ సర్పంచ్ పకీరప్ప, ఏకాంతు, సుధాకర్, శ్రీరాములు, శ్రీనివాసులు , నరేష్, బండ్లయ్య , లింగన్న, హనుమంతు, ఆనంద్, రాము నాయక్, జగదీష్ నాయక్, సంఘాల కృష్ణ, సత్యప్రకాష్‌తో పాటు మరింతమంది తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకునేలా చూడాలి ; జడ్జి

ఫోటో నం. 24 ఆదోనిలీగల్ 01. మాట్లాడుతున్న జడ్జి పి.జె.సుధ



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి24, ప్రభాతవార్త;** మార్చి 9వ తేదీన జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదోని రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి (జడ్జి), మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి.జె.సుధ పోలీసులకు సూచించారు. ఈ మేరకు శనివారం స్థానిక కోర్టులో డీయస్పీ శివనారాయణస్వామి, పోలీసులతో జడ్జి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ లోక్‌అదాలత్ గురించి కక్షిదారులకు, ప్రజలకు తెలియజేసి లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. రాజీయే రాజ మార్గమని తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో డీయస్పీ శివనారాయణస్వామి, ఆయా పోలీస్‌స్టేషన్‌ల సీఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీలో నూతనోత్సవం



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా శనివారం ఆళ్లగడ్డ పట్టణంలోని రామలక్ష్మీ కొట్టాల, ఆచారి కాలనీల్లో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పర్యటించారు. శనివారం టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆళ్లగడ్డ అసెంబ్లీ అభ్యర్థిగా భూమా అఖిల ప్రియ పేరు ప్రకటించడంతో కార్యకర్తల్లో నూతనోత్స హం నెలకొంది. బాబుషూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి భూమా అఖిల ప్రియ, భార్గవ్‌రామ్‌లు రాగానే వారికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గజమాలతో స్వాగతం పలికారు. ఈసందర ్భంగా ఆమె బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టె అభివృద్ధి పథకాలను వివరించి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహాశివరాత్రి బ్రహోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం



**మహానంది, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో నిర్వహించబోవు మహాశివరాత్రి ఏర్పాట్లకు సంబంధించిన సమీక్ష సమావేశం ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా మార్చి 6 నుంచి 11వ తేది వరకు బ్రహోత ్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. అందులోభాగంగా ఆలయ అధికారులు పలు అంశాలపై చర్చించారు. భక్తులకు అన్నిఏర్పాట్లు కల్పించెందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు క్షేత్రానికి అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు, ఆలయ అధికారులు, ఆలయ వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసును చేధించిన త్రీటౌన్ పోలీసులు....

### - అల్లుడే ఇంటి దొంగ - రెండు రోజుల్లో కేసును చేధించిన పోలీసులు



**ఆదోనిటౌన్, ఫిబ్రవరి24, ప్రభాతవార్త;** గత రెండు రోజులక్రితం గురువారం పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో జరిగిన దొంగతనం కేసును త్రీటౌన్ పోలీసులు చేధించారు. శనివారం స్థానిక త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో స్వాధీనం చేసుకున్న బంగారం, వెండి ఆభరణాలను మీడియాకు చూపుతూ త్రీటౌన్ సీఐ నరసింహరాజు వివరాలు వెల్లడించారు. పట్టణంలోని రాఘవేంద్ర కాలనీకి చెందిన షాహీక్‌కు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె హీనా, చిన్న కుమార్తె షాహీనా. పెద్ద కుమార్తె హీనాను మహారాష్ట్రలోని హుస్నాబాద్ పట్టణానికి చెందిన సయ్యద్‌ఇషాక్‌కు ఇచ్చి పెళ్లి చేశారు. చిన్న కుమార్తె షాహీనాకు అప్పుడప్పుడు బంగారం, డబ్బులను తల్లి షాహీన్ ఇస్తూ ఉండేది. పెద్ద అల్లుడు సయ్యద్‌ఇషాక్ తమకు బంగారం, నగలు ఇవ్వాలని అడిగేవాడు. కానీ అత్త పట్టించుకునేది కాదు. ఇవ్వను అని మండికేసింది. దీంతో పెద్ద అల్లుడు సయ్యద్‌ఇషాక్ కోపం పెంచుకున్నాడు. ఈనెల 21వ తేదీన అత్త షాహీన్ ఇంట్లో లేదు అన్న విషయాన్ని గమనించాడు. 22వ తేదీన అత్త ఇంటికెళ్లి తాళాన్ని పగలగొట్టి లోపలికి వెళ్లాడు. బీరువాను పగలగొట్టి బంగారం, వెండిఆభరణాలను, కొంత నగదును దొంగలించాడు. ఇంట్లో దొంగత ్నం జరిగిందని తెలుసుకున్న అత్త షాహీన్ ఈనెల 22వ తేదీన త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిం ది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టగా అల్లుడే ఇంటి దొంగ అని తేల్చారు. ముద్దా యి పెద్ద అల్లుడు సయ్యద్‌ఇషాక్ పట్టణంలోని రిలయన్స్ ట్రెండ్స్ వద్ద తిరుగుతున్నాడని తెలుసుకున్న పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఉన్న ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీ నం చేసుకున్న బంగారం, వెండి ఆభరణాల విలువ దాదాపు రూ.4.80 లక్షలు ఉంటుందని సీఐ తెలి పారు. రెండు రోజుల్లో దొంగతనం కేసును చేధించిన పోలీసులను డీయస్పీ శివనారాయణస్వామి అభినందించారు.

## బిజెపి ప్రజాపోరులో భూమా కిశోర్‌రెడ్డి

**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ నియోజకవర్గం బిజెపి ఇంచార్జీ భూమా కిశోర్‌రెడ్డి శనివారం ఆళ్లగడ్డలో ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక బొరుగుల బట్టి వీధి, ఉశేన్‌రెడ్డి వీధి, తోటపల్లి నరసయ్య వీధి, ఆశ్రమ వీధుల్లో ఇంటింటికి తిరిగి ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధిని రాష్ట్రానికి చేసిన అందించిన పథకాలను ప్రజలకు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే బిజెపి పార్టీకి ప్రజలు పట్టం కట్టాలన్నారు. అలాగే ఆళ్లగడ్డలో భూకబ్జాలు, దౌర్జన్యాలు ఎక్కువ అయ్యాయని ప్రజల ఆస్తులకు భద్రత కరువయిందని అన్నివిధాల ఆళ్లగడ్డ ప్రజలకు అందు బాటులో ఉంటూ అండగా ఉంటానని ఆయన హామి ఇచ్చారు. బిజెపి అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించాలని ఆయన తెలిపారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదతరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం లోకల్ దొంగలు అరెస్ట్



**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి24, ప్రభాతవార్త :** శ్రీశైలంలో బతుకుదేరువు కోసం ఆటోలు నడుపుకుం టూ, చిన్నచిన్న పనులు చేసుకుంటూ రాత్రి సమయంలో క్షేత్రంలో దొంగతనాలు చేసేందుకు రెకి ్క నిర్వ హిస్తు పోలీసుల కళ్లు కప్పి తప్పించుకోని తిరిగే కొందరు స్థానిక దొంగలను శ్రీశైలం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.ప్రసాదరావు పర్యవేక్షణలో శ్రీశైలం ఒకటవ పట్టణ ఎస్.ఐ జి.లక్ష్మణరావు, సిబ్బందితో కలిసి దొంగలను అరెస్ట్ చేసారు. పోలిసులు అదుపులోకి తీసుకున్న నిందితుల్లో ఘంటమఠం సమీపంలో నివాసం ఉంటున్న పగడాల శివ అనే ఆటో డ్రైవర్, కోత్తపేట వడ్డేకాలనీలో నివాసముఉంటున్న మరో బాలుడు ఇరువురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్బంగా సి.ఐ ప్రసాదరావు విలేఖర్ల సమావేశంలో మాట్లడుతూ నంద్యాల జిల్లా ఎస్పి రఘువీర్‌రెడ్డి ఉత్తర్వుల మేరకు, ఆత్మకూరు డి.ఎస్.పి ఎ.శ్రీనివాస్ పర్యవేక్షణలో దర్యాప్తు చేయడం జరిగిందని వివరించారు. అదుపులోకి తీసుకున్న ఇద్దరు ముద్దాయిలు ఆన్‌లైన్ గేమ్స్ కు, త్రాగుడుకు, చెడు వ్యసనాలకు బానిసలై శ్రీశైలంలో రెండు సంవత్సరాల నుండి తాళం వేయబడిన ఇళ్ళలో రాత్రిపూట దొంగతనాలకు పాల్పడడం జరుగుతుందని చెప్పారు. 2023వ సంవత్సరం ఆగస్టు నెలలో యాదవ సత్రం సమీపంలో గల మల్లికార్జున ఇంటిలో జరిగిన రాత్రిపూట చేసిన దొంగతనంలో మూడున్నర తూలాల బంగారం, నగదు రూ.45,000/-లను, 2024 వ సంవత్సరం పిబ్రవరి నెలలో హరికృష్ణరెడ్డి ఇంట్లో జరిగిన దొంగతనంలో నగదు రూ.90,000/-లను వారి నుండి స్వాదీనం చేసుకోవడం జరిగిందని పేర్కన్నారు. ముద్దాయిలు నేరము చేయడానికి వాడిన ఆటోను కూడా స్వాదినం చేసుకోవడం జరిగిందని వివరించారు. ముద్దాయిలను అరెస్ట్ చేసే విషయంలో పాల్గోన్న సిబ్బంది సుబ్బరాజు, శంకర్‌రెడ్డి, సుంకన్న, బాలకృష్ణ, నాగవేణి, పెద్దల సమక్షంలో నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు.

# డోన్ టీడీపీ అభ్యర్థిగా కోట్ల పేరు ప్రకటనతో రాజకీయ వర్గాల్లో కుదుపు

**బేతంచెర్ల, ఫిబ్రవరి24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే ఓ ప్రత్యేకతను సంతరించుకున్న డోన్ నియోజకవర్గం కోట్ల, కెఇ కుటుంబాలకు ఒకప్పుడు రాజకీయ కంచుకోటగా పేరొందగా ఇటీవల కెఇ ప్రతాప్ రెండుమార్లు ఓటమిని చవిచూడడం, కోట్ల కుటుంబం రెండు దఫాల సార్వత్రికల ఎన్నికల్లో నియోజకవర్గానికి దూరంగా ఉన్నా నేపథ్యంలో 2024 సార్వత్రిక ఎన్నికలకు డోన్ టీడీపీ అభ్యర్థిగా కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి పేరును ప్రకటించడంతో నియోజకవర్గంతోపాటు మండలంలోని రాజకీయ వర్గాల్లో కుదుపు కనిపించింది. 2004 ఎన్నికల్లో కోట్ల సుజాతమ్మ కాంగ్రెస్ నుండి పోటీచేసి టీడీపీ నుండి పోటీచేసిన కెఇ ప్రభాకర్ పై విజయం సాధించడం జరిగింది. అనంతరం 2009లో రాష్ట్ర విభజనతో నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడింది. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా కోట్ల సుజాతమ్మ, టీడీపీ అభ్యర్థిగా మాజీ డిప్యూటీ సీఎం కె.ఇ.కృష్ణమూర్తి పోటీ చేయగా సుజాతమ్మ పై కె.ఇ.కృష్ణమూర్తి విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో రాష్ట్ర విభజన కారణంగా కాంగ్రెస్ రాష్ట్రంలోనే తన ఉనికిని కోల్పోయేంత దుస్థితికి వెళ్లిపోయింది. దీంతో ఎన్నో ఏళ్లుగా రాజకీయ ప్రత్యర్థులుగా కొనసాగిన కోట్ల కుటుంబం సైతం టీడీపీలో చేరడం జరిగింది. దీంతో ఇరువర్గాలు డోన్ నుండే పోటీ చేయడం అసాధ్యం కావడంతో కోట్ల కుటుంబం ఆలూరు నియోజకవర్గానికి, కర్నూలు పార్లమెంట్‌కు పోటీ చేసేందుకు వెళ్లింది. డోన్ నియోజకవర్గంలో కెఇ కుటుంబీకుడు కె.ఇ.ప్రతాప్ 2014లో, 2019లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేయడం జరిగింది. అప్పటికే కెఇ వర్గీయులతో విబేధాలు ఉన్న కారణంగా కోట్ల వర్గీయులు అప్పడప్పుడే నూతనంగా నియోజకవర్గానికి పరిచయమైన ప్రస్తుత ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి వైఎస్సార్‌సీపీలో ఉండడంతో ఆయన చెంతకు చేరారు. అయితే కోట్ల వర్గీయులు ఆ కుటుంబంతో ఉన్న సంబంధాలను పదేళ్లుగా కొనసాగిస్తూ వచ్చారు. ప్రస్తుతం కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి టీడీపీ అభ్యర్థిగా ప్రకటించడంతో ప్యాపిలి, డోన్ మండలలతోపాటు బేతంచెర్ల మండలంలో ఉన్న రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఓ సామాజిక వర్గం కోట్ల చెంతకు తిరిగి చేరుకోనుందని ఇప్పటికే చర్చనీయాంశంగా మారింది. దీంతో ఏ పార్టీకి ఎలాంటి ముప్పు వాటిల్లుతుందోనని చర్చలు ఊపందుకున్నాయి. పలువురు కోట్ల వర్గీయులు ప్రస్తుత అధికార పార్టీలోనే కొనసాగుతున్నారని వారందరూ తిరిగి టీడీపీలోకి వెళ్లే అవకాశం ఎక్కువగా ఉందని దీంతో టీడీపీ, వైఎస్సార్‌సీపీల మధ్య సార్వత్రిక ఎన్నికల్లో తీవ్ర పోటీ తప్పదని పలువురు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా ఈ సార్వత్రిక ఎన్నికల్లో విజయం ఎవరిని వరిసు ్తందో వేచి చూడాల్సిందే.

## బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**సిబెళగల్, ఫిబ్రవరి24, ప్రభాతవార్త:** సిబెళగల్ మండల పరిధిలోని మూడుమాల గ్రామంలో రూ.32కోట్ల నిధులతో చేపట్టబోయే బీటీ రోడ్డు నిర్మాణానికి శనివారం కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, వైసీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదిమూలపు సతీష్‌ల ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కోట్ల హర్షవర ్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కొత్తకోట నుండి తిమ్మన్‌దొడ్డి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంతోపాటు వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే గ్రామాలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో వైసీపీ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలియజేశారు. వైసీపీ పాలనలో ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ సేవలు ఇంటి వద్దకే అందించే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాలంటరీ, గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి కులాలకు, మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని పథకాల కోసం ఏ ఒక్కరు లంచాలు ఇవ్వలసిన అవసరం లేకుండానే గ్రామ సచివాలయాల ద్వారా పథకాలను పొందవచ్చునని ఆయన తెలియజేశారు. రాబోవు ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలని అలాగే నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆదిమూలపు సతీష్‌ను గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొంతల మునెప్ప, మండల ఉపాధ్యక్షురాలు మంగమ్మరెడ్డి, గ్రామ సర్పంచ్ బతుకమ్మ, ఈర్లదిన్నె నాగేశ్వరరెడ్డి, బెళగల్ టీజీ వెంకటేష్, మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, మూడుమాల వైసీపీ కార్యకర్త మద్దిలేటి, ఈర్లదిన్నె సోమన్న, మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారి సన్నిధిలో కోట్ల పూజలు



**కోడుమూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో వెలసిన శ్రీచౌడేశ్వరీ మాత సన్నిధిలో శనివారం మాజీ కేంద్ర మంత్రి, టీడీపీ జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి ప్రత్యేక పూజలు గావించారు. పట్టణంలో గత వారం రోజుల పాటు జరిగే అమ్మవారి జాతర సందర్భంగా కోడుమూరు మేజర్ గ్రామ పంచాయితీ పాలక వర్గంచే చీర సారేను అందజేయడం అనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. ఆ సాంప్రదాయం ప్రకారం ప్రస్తుత పాలక వర్గం గత మూడేళ్ల నుంచి అమ్మవారికి పట్టువస్త్రాలను అందజేయడం చేపట్టారు. ఉదయం స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయం నుంచి సర్పంచ్ భాగ్యరత్నతో పాటు పాలక వర్గం సభ్యులు, టీడీపీ పార్టీ శ్రేణులతో కలిసి పట్టణ పురవీధుల గుండా భారీ ప్రదర్శనగా వెళ్లి అమ్మవారి సన్నిధిని చేరుకున్నారు. ఆ తరువాత వారంతా అమ్మవారి సన్నిధిలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు గావించారు. టీడీపీ నాయకులు కోట్ల కవితమ్మ, ఆకేపోగు ప్రభాకర్, మధుసూదన్‌రెడ్డి, హేమాద్రిరెడ్డి, సి.బి లత, కె.యి రాంబాబు, కె.యి మల్లికార్జునగౌడ్, ఆంద్రయ్య, కిరణ్మయి, తులస్సి, గౌరి, గుంతకంటి వేణుగోపాల్‌రెడ్డి, గోపాల్‌నాయుడు, ఇ. రవీంద్రగౌడ్, లక్ష్మయ్యశెట్టి, ఎల్లప్ప నాయుడు, ఆలయ కమిటి సభ్యులు కావ నాగరాజు, కావ నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

**నేడు అమ్మవారి రథోత్స వ వేడుకలు :** పట్టణంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీ దేవి తిరుణాల రథోత్స వ వేడుకలు ఆదివారం సాయంత్రం వైభవంగా సాగించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని దేవాంగ కమిటి సభ్యులు తెలిపారు. వారం రోజుల పాటు నిర్వహించే జాతర ఉత్స వాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు.

## దోచుకోవడం దాచుకోవడం తప్ప వైసీపీ పాలనలో చేసిందేమిలేదు - మాజీ మంత్రి భూమా అఖిలప్రియ



**చాగలమర్రి, ఫిబ్రవరి24, ప్రభాతవార్త:** వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ గత ఐదేళ్ల పాలనలో దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి చేసింది శూన్యమని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ విమర్శించారు. శనివారం మండలంలోని మల్లివేముల గ్రామానికి చెందిన కొందరు ఈదుల శంకర్‌రెడ్డి, నందివాహనరెడ్డి, విఘ్నేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, జగదీశ్వరరెడ్డి, సాంబశివారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శేఖ ర్‌రెడ్డిలతోపాటు మరో 15 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి మాజీ మంత్రి భూమా అఖిలప్రియ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఐదేళ్ల అరాచక పాలనలో విసిగిపోయిన ప్రతిఒక్కరు చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాలనే ఆలోచనతో పార్టీలోకి వస్తున్నరన్నారు. గుండాయిజం, రౌడీయిజం చేసేందుకు వైసీపీ నాయకులకు సమయం ఉంది కాని తాలుకా సమస్యల పై సమయంలేదని విమర్శించారు. తాలుకాలో రూ.180కోట్లతో అమృత పథకాన్ని ప్రవేశపెట్టి ఇంటింటికి మంచినీటి కుళాయి ఇవ్వాలన్నా లక్ష్యంతో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలుపరచారని కాని ఈ పథకాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు తమ కమిషన్ల కోసం నిలిపివేశారని ఆమె ఆరోపించారు. తాలుకాలో ప్రజలు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ సమస్యలను పరిష్కరించకుండా వైసీపీ నాయకులు ట్యాంకర్ల ద్వారా నీటిని తొలి ప్రభుత్వ నిధులు దోచుకోవాలన్న ఆలోచనతో ఉన్నారన్నారు. బోర్లు రీచార్జ్ అయ్యేందుకు ఒక్కిలేరు, తెలుగుగంగకు కొంత నీటిని విడిపించలేని పరిస్థితుల్లో ఈ నాయకులు ఉన్నారన్నారు. ఎవరు ఏమి చేస్తున్నారో ప్రజలు అన్ని గమనిస్తున్నారని అందుకే వైసీపీని వీడి పలువురు పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాలుకా టీడీపీ నాయకులు భార్గవ్‌రామ్, మండల కన్వీనర్ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ శాస్త్రి, ప్రతాప్‌రెడ్డి, కొలిమి షరీఫ్, సల్ల నాగరాజు, జెట్టి నాగరాజు, బాబయ్య, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సంజీవరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, సుబ్బరాయుడు, బ్రహ్మానందరెడ్డి , ప్రతాప్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ సభ్యత్వం లేని వారికి టిక్కెట్

- ముప్పై ఏళ్లు కష్ట పడితే .. ఇదేనా ... గుర్తింపు !
- 53 రోజులు జైల్లో ఉంటే చంద్రన్నకు అండగా నిలబడ్డా..!!
- ఎవరి ప్రలోభాలకు లొంగారు..?
- పునఃరాలోచించక పోతే ఆత్మహత్యే శరణ్యం
- కోడుమూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జు ఆకేపోగు ప్రభాకర్



**కోడుమూరు, ఫి బ్రవరి 24, ప్రభాతవార్త :** కష్ట పడితే గుర్తింపు .. ఇస్తానన్నావూ... ఆ గుర్తింపు కోసం ముప్పై ఏళ్లు నీ వెంటే నడిచాను.., జెండాను మోసాను, ఒత్తిడిలను ఎదుర్కొన్నాను.., అవమానాలను భరిస్తూ... పార్టీ బలోపేతంకు ఎంతో శ్రమించాను.. చివరకు నాకు ఇచ్చింది గుర్తింపు అంటే ఇదా .. అంటూ కోడుమూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జు ఆకేపోగు ప్రభాకర్ మనోదన, బావోగే ్వదంతో కన్నీటి పర్యంతమయ్యారు. శనివారం టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వచ్చే ఎన్నికలకు పోటే చేసే అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. ఈ జాబితాలో కోడుమూరు అసెంబ్లీ స్థానంకు ఎంపిక చేసిన బొగ్గుల దస్తగిరి నియామకంపై కోడుమూరు నియోజకవర్గంలోని టీడీపీ శ్రేణులంతా తీవ్ర అసంతృప్తి చెందారు. ఈ విషయంపై నియోజకవర్గ ఇంచార్జు ఆకే పోగు ప్రభాకర్ కూడా తన అసంతృప్తిని వెలగక్కారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏనాడు టీడీపీ జెండాను మోయలేదు, ఎక్కడో ఉన్న అనామత్తు వ్యక్తికి అందలం ఎక్కించడం మీకు తగునా.. అని కూడా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పై తన అక్కస్సు ను బయటపెట్టారు. ఎవరి ప్రలోభాలకు తలొగ్గి ఈ నిర్ణయం తీసుకున్నారు, 53 రోజుల పాటు జైలులో ఉన్న రోజుల్లో తాను చంద్రన్నకు అండగా ఉండి పార్టీని ముందుకు తీసుకుపోవడంతో పాటు, అధికార వైసీపీ పార్టీపై తీవ్ర స్థాయిలో వ్యతిరేకించిన వారిలో ముందు వరుసలో తానున్నానన్నారు. ఇలా తాను పార్టీకి వెన్నెంటి ఉండే తనకు ఇలాంటి గుర్తింపునివ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఈ నిర్ణయంపై పార్టీ క్యాడర్ అంతా వ్యతిరేకిస్తోందన్నారు. పార్టీ జెండాలు మోయలేని వారికే గుర్తింపులు ఇస్తే తాను ఇక పార్టీలో ఇమడలేనని, ఈ రోజు తీసుకున్న నిర్ణయంపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పు:నారోచించక పోతే తనతో పాటు భార్య, పిల్లలతో పాటు ఆత్మహత్యలు చేసుకుంటామని ప్రకటించారు. తాము చనిపోయిన తరువాత శవాలను దాటుకుంటూ ఎన్నికల ప్రచారాలు చేసుకోవాలని అధినేత చంద్రన్నకు విన్నవించారు.

**కోడుమూరు అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి దస్తగిరి పేరును మార్చక పోతే ముకుమ్మడి రాజీనామాలే.. :** పార్టీ నమ్ముకొని పని చేసిన వారికే టిక్కెట్లు ఇవ్వాలని, పార్టీకి ఏనాడు పనిచేయని వారికి టిక్కెట్ ఇవ్వడంపై తామంతా వ్యతిరేకితిస్తున్నామని, ఈ విషయంపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మరోక సారి ఆలోచించి అభ్యర్థిని మార్చక పోతే తామంతా పార్టీకి రాజీనామాలు చేస్తామని గూడూరు మండల టీడీపీ నాయకులు జులకల్ సుధాకర్‌రెడ్డి తెలిపారు.

## ఏపీలో బీజేపీకి వైసీపీ టీడీపీ జనసేన దాసోహం



**చాగలమర్రి, ఫిబ్రవరి24, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీకి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు దాసోహమయ్యాయని మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ ఎంపి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా వ్యవహారాల చైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక పీఎస్ డాబా వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ మూడు ప్రాంతీయ పార్టీలు రాష్ట్రానికి ద్రోహం చేసిన బీజేపీతోనే జతకట్టి రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నయన్నారు. విభజన చట్టంలోని హామీలను బీజేపీ ప్రభుత్వం ఏ ఒక్కటి కూడా అమలుపరచలేదని విమర్శించారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తున్నామని చెప్పడం ఆం ధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం చేసినట్లయిందని అలాగే కడపలో ఉక్కు ఫ్యాక్టరీని కడతామని ఇంతవరకు దాని ఊసేలేదన్నారు. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం ఉమ్మడి కూటమితో రా ష్ట్రంలో అని ్న స్థానాల్లో పోటీ చేసి నంబర్‌వన్ స్థానంలో నిలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల మాదిరిగానే వైఎస్ షర్మిల ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలిగా నియమింపబడడంత ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామన్నారు. పోలవరానికి ఇంతవరకు నిధులు సమకూర్చకుండా పూర్తి చేయకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రానికి సంజీవి లాంటి ప్రత్యేక హోదాకు పంగనామాలు పెట్టిందని రాయలసీమ, ఉత్తరాంధ్రకు బుందేఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజికి తిలోదకాలు ఇచ్చిందని విమర్శించారు. అటువంటి బీజేపీ పార్టీతో ఈ రాష్ట్రానికి చెందిన ప్రాంతీయ పార్టీలు వైకాపా, టీడీపీ, జనసేన పొత్తుల కోసం పాకులాడడం సిగ్గుచేటని ఈ మూడు పార్టీలు బీజేపీ చేతిలో కీలుబొమ్మగా మారాయన్నారు. రా ష్ట్రానికి రావాల్సి న అబివృద్ధి ప్యాకేజీ నిధులు, విభజన చట్టంలోని అంశాలు అమలుకావాలన్నా అది ఒక కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్, వామపక్షాల పొత్తు రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల్లో ఈ రాష్ట్రానికి అవసరమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వామపక్షాల అలుపెరగని పోరాటం చేస్తున్నాయని ఆయన కితాబిచ్చారు. కాంగ్రెస్, వామపక్షాల పొత్తులో దుష్టచతుష్ట పార్టీలైన బీజేపీ, వైకాపా, టీడీపీ, జనసేన పార్టీలు చిత్తుకావడం తప్పదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 26న అనంతపురంలో జరిగే బహిరంగ సభలో కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఎన్నికల శంఖరావాన్ని పూరిస్తారన్నారు. ఈ భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్ షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం సంతరించుకుంటుందని రాష్ట్రానికి కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏ పార్టీ కూడా చేయలేదన్నారు. అనంతపురం సభ తరువాత మరో మూడు చోట్ల భారీ బహిరంగ సభలను నిర్వహిస్తామన్నారు. ఈ సభలకు కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీలు పాల్గొంటారన్నారు. కావునా రాష్ట్రంలో కాని, దేశంలోకాని కాంగ్రెస్ పార్టీని ప్రతిఒక్కరు ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా డీసీసీ కార్యదర్శి మహబూబ్ బాషా(పాపాజీ), అన్నమయ్య జిల్లా పుంగనూరు కన్వీనర్ సింగం రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ రజాక్, సాధిక్, అమర్, ఉత్తన్న, సుబ్బరాయుడు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి - ఎమ్మెల్యే కాటసాని



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి24, ప్రభాతవార్త:** పేదరికంలో ఉండి ప్రమాద సమయాల్లో పీకల్లోతు కష్టాల్లోకి వెలుతున్న అభాగ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో అండగా నిలుస్తుందని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం కొలిమిగుండ్ల మండలం నాయినిపల్లె గ్రామానికి చెందిన దస్తగిరి అనే వ్యక్తికి సీఎం సహాయ నిధి నుండి రూ.2లక్షలు నిధులు మంజూరు కావడంతో చెక్కును బాధితుడికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అందజేశారు. నాయినిపల్లె గ్రామానికి చెందిన దస్తగిరి నివాస గృహం గతంలో ప్రమాదవశాత్తూ విద్యుత్‌షాక్ తగిలి ఇంట్లోని వస్తువులు కాలిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి విషయాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సీఎం సహాయ నిధి నుండి నిధులను మంజూరు చేయించారు. దీంతో బాధిత కుటుంబం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితుడు దస్తగిరి, రవి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ వేలు కొరికిన పొదుపు సంఘం లీడర్ - కేసు నమోదు

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి24, ప్రభాతవార్త:** పొదుపు సంఘం గ్రూప్‌కు లీడర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీలత గ్రూప్ సభ్యురాలైన విజయలక్ష్మి వేలు కొరికి రక్త గాయం చేసిందని బాధితురాలు విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ జి.నరసింహులు శనివారం వెల్లడించారు. గ్రూప్ సభ్యులకు రావాల్సి న పొదుపు డబ్బును గ్రూప్ లీడర్ తన సొంత పనికి ఎటువంటి అనుమతి లేకుండా వాడుకుని గ్రూప్ సభ్యులకు డబ్బులు ఇవ్వలేదు. దీంతో గ్రూప్ లీడర్ శ్రీలతను వివరణ అడగటానికి గ్రూప్ సభ్యురాలు విజయలక్ష్మి ఆమె సోదరులు రాంమోహన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డిలు కలిసి వెళ్లగా వారి పై శ్రీలత దాడిచేసి చేతి వేళ్లను కొరికిందని పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.